www.prajanaava.in
Telugu Daily
ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు : 08 | వెల రూ.5.00

ప్రజానావ
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న
ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
☎ : 99484 33277 / 9014966169

Published from: **Hyderabad, Rangareddy, Karimnagar** Circulated to: **Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad**
హైదరాబాద్ | సంపుటి 01 | సంచిక: 196 | శనివారం | 11 జులై, 2026

ఉత్తరాది అతలాకుతలం

వార్త 6లో..

- విధ్వంసం సృష్టిస్తున్న వానలు
- వరుసగా విరిగిపడుతున్న కొండచరియలు
- హిమాచల్, ఉత్తరాఖండ్‌లో జాతీయ రహదారుల మూసివేత
- మిజోరం, త్రిపురలో తగ్గని వరదలు
- సురక్షిత ప్రాంతాలకు వేలాది మంది తరలింపు
- వర్ష బీభత్సానికి దేశవ్యాప్తంగా మరో ఐదుగురు మృతి

నైరుతి రుతుపవనాలు దేశవ్యాప్తంగా ఉధృతంగా కొనసాగుతుండటంతో ఉత్తరాది, ఈశాన్య రాష్ట్రాలు వరుస ప్రకృతి విపత్తులతో అతలాకుతలమవుతున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ నుంచి అతి భారీ వర్షాలకు హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో కొండచరియలు వరుసగా విరిగిపడుతున్నాయి. దీంతో కీలక జాతీయ రహదారులు మూతపడి రాకపోకలు స్తంభించాయి. మరోవైపు మిజోరం, త్రిపురలో వరదలు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో వేలాది మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సి వచ్చింది. వర్షాలకు సంబంధించిన వేర్వేరు ఘటనల్లో శుక్రవారం మరో ఐదుగురు ప్రాణాలు కోల్పోగా, పలు రాష్ట్రాల్లో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. హిమాచల్‌ప్రదేశ్‌లో భారీ వర్షాలు సాధారణ జీవనాన్ని పూర్తిగా అస్తవ్యస్తం చేశాయి. పలు జిల్లాల్లో రహదారులు దెబ్బతినగా, వంతెనలు ప్రమాదకర స్థితికి చేరుకున్నాయి. చెట్లు నేలకొరగడంతో విద్యుత్, రవాణా సేవలకు అంతరాయం ఏర్పడింది. అనేక ప్రాంతాల్లో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. కులు జిల్లాలో కొండచరియల నుంచి జారిపడిన భారీ బండరాయి తగిలి 70 ఏళ్ల వృద్ధుడు మృతిచెందగా, సోలన్ జిల్లా ఆర్కీ ప్రాంతంలో మరో ఘటనలో ఇద్దరు గాయపడ్డారు. షిమ్లా పరిసరాల్లో 27 లింక్ రోడ్లు మూతపడగా, కల్కా–షిమ్లా జాతీయ రహదారిపై పలుచోట్ల రాక్‌ఫాల్స్ సంభవించాయి. కిన్నౌర్ జిల్లాలో సంగ్లా వంతెనకు కూడా ముప్పు పొంచి ఉందని అధికారులు హెచ్చరించారు.

టీఆర్ఎస్‌ను గెలిపిస్తే..
అక్క రాజ్యం చూపిస్తా

- మా ప్రభుత్వంలో రైతుకు కుర్చీ వేసి గౌరవిస్తాం
- మహిళల కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రకటిస్తాం
- గిరిజనుల సమస్యలపై ఢిల్లీ దాకా కొట్లాడుతాం
- 'పాంచజన్యం'తో ముందుకెళ్తాం
- టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత

2

40ఏళ్ల తర్వాత న్యూజిలాండ్‌కు భారత ప్రధాని

2

- ఆక్లాండ్‌కు చేరుకున్న నరేంద్ర మోదీ

భద్రాచలం రాముడిపై ఆన..
117 సీట్లు గెలుస్తాం

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం

పాలమూరు అంటే ప్రాణం..
ఖమ్మం నా గుండెకాయ

- బావ–బామ్మర్దులు కలిసి ఊరుమీద పడి తిరుగుతున్నారు
- కేసీఆర్‌ను ఫామ్‌హౌస్‌కే పరిమితం చేసేశాం
- కల్వకుంట్ల కుటుంబాన్ని రాజకీయంగా తొక్కేస్తా
- పెరగనున్న అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలు
- రాహుల్‌ను ప్రధాని చేయడమే మా లక్ష్యం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- మధిర రైతు ఆశీర్వాద సభలో రైతుభరోసా నిధుల విడుదల



రాష్ట్రంలో అసెంబ్లీ స్థానాలు 119 నుంచి 182కు, లోక్‌సభ స్థానాలు 17 నుంచి 26కు పెరుగుతాయి. ఆ తర్వాత జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ 117కు పైగా అసెంబ్లీ స్థానాలు గెలుచుకుంటుంది. భద్రాచలం శ్రీరాముడిపై ఒట్టేసి చెబుతున్నా. 2029లో జరిగే ఎన్నికల్లో 20 లోక్‌సభ స్థానాలను కాంగ్రెస్‌కు గెలిపిస్తే రాహుల్ గాంధీని ప్రధానిని చేసే అవకాశం ఉంటుంది. ఖమ్మం జిల్లా నా రాజకీయ జీవితంలో కీలక పాత్ర పోషించింది. పాలమూరు నాకు ప్రాణమైతే.. ఖమ్మం గుండెకాయలాంటిది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లలో రైతుల సంక్షేమం కోసం రూ.1.70 లక్షల కోట్లకుపైగా వ్యయం చేశాం. వరి కొనుగోలుతో పాటు బోనస్ చెల్లించి రైతులను ఆదుకుంటున్నాం. రైతు కళ్లలో ఆనందమే మా ప్రభుత్వానికి నిజమైన ఆశీర్వాదం

– రైతు ఆశీర్వాద సభలో
సీఎం రేవంత్ రెడ్డి

ప్రజానావ, ఖమ్మం:

ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని జగన్నాథపురంలో నిర్వహించిన రైతు ఆశీర్వాద సభ రాజకీయ వేడిని సంతరించుకుంది. రైతుభరోసా తుది విడత నిధులను విడుదల చేసిన అనంతరం జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ భవిష్యత్ రాజకీయ లక్ష్యాలను ప్రకటించడంతో పాటు బీఆర్ఎస్, బీజేపీలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో అసెంబ్లీ స్థానాలు 119 నుంచి 182కు, లోక్‌సభ స్థానాలు 17 నుంచి 26కు పెరుగుతాయని, ఆ తర్వాత జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ 117కు పైగా అసెంబ్లీ స్థానాలు గెలుచుకుంటుందని భద్రాచలం శ్రీరాముడిపై ఒట్టేసి చెబుతున్నానని రేవంత్‌రెడ్డి అన్నారు. 2029లో జరిగే ఎన్నికల్లో 20 లోక్‌సభ స్థానాలను కాంగ్రెస్‌కు గెలిపిస్తే రాహుల్ గాంధీని ప్రధానిని చేసే అవకాశం ఉంటుందని ప్రజలను కోరారు. ఖమ్మం జిల్లా తన రాజకీయ జీవితంలో కీలకపాత్ర పోషించిందని, పాలమూరు తనకు ప్రాణమైతే ఖమ్మం గుండెకాయలాంటిదని పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లలో రైతుల సంక్షేమం కోసం రూ.1.70 లక్షల కోట్లకుపైగా వ్యయం చేశామని తెలిపారు. వరి కొనుగోలుతో పాటు బోనస్ చెల్లించి రైతులను ఆదుకుంటున్నామని, రైతు కళ్లలో ఆనందమే తమ ప్రభుత్వానికి నిజమైన ఆశీర్వాదమని చెప్పారు.

బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు

గత ఎన్నికల్లో బీఆర్ఎస్ మాయమాటలు, డబ్బుతో వస్తున్నా కాంగ్రెస్ గెలుస్తుందని తాను చెప్పానని, ప్రజలు అదే తీర్పు ఇచ్చారని రేవంత్ గుర్తు చేశారు. కేసీఆర్‌ను ప్రజలు ఫామ్‌హౌస్‌కే పరిమితం చేశారని, కల్వకుంట్ల కుటుంబాన్ని తెలంగాణ రాజకీయాల నుంచి పూర్తిగా తప్పించే వరకు కాంగ్రెస్ కార్యకర్తలు విశ్రమించరని వ్యాఖ్యానించారు. అధికారాన్ని కోల్పోయిన అక్కసుతోనే బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని ప్రచారం చేసిన వారే ఇప్పుడు ప్రజలకు సమాధానం చెప్పాలని,

తరువాయి 2లో..

గతంలో రైతుబంధు కోసం తిప్పించుకున్నారు

- రెండున్నర ఏళ్లలోనే మహిళలకు రూ. 67,000 కోట్ల రుణాలు
- పండించిన ప్రతి గింజను కొంటున్నాం
- రైతు ఆశీర్వాద సభలో డిప్యూటీ సీఎం భట్టి

ప్రజానావ, ఖమ్మం : తెలంగాణలోని రైతులకు పెట్టుబడి సాయం అందించే క్రమంలో ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. రైతు భరోసా పథకం కింద నూతనంగా రూ. 1,009 కోట్ల నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల వూదుగా విడుదల చేయగా, ఆ మొత్తాన్ని నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశారు. గత ప్రభుత్వం రైతు బంధు నిధుల కోసం 169 రోజులు తిప్పించుకునేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వలం 9 రోజుల్లోనే రూ. 9 వేల కోట్లు ఇచ్చిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కొనియాడారు. ఇప్పటివరకు 74 లక్షల మంది రైతులకు, 1.45 కోట్ల ఎకరాల భూములకు గానూ మొత్తం రూ. 8,759 కోట్ల పెట్టుబడి సాయాన్ని అందించామన్నారు. అలాగే మహిళా సంక్షేమానికి కట్టుబడి వలం రెండున్నర ఏళ్లలోనే మహిళలకు రూ. 67,000 కోట్ల రుణాలను అందించామని, పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తూ రైతును రాజుగా చూస్తున్నామని భట్టి స్పష్టం చేశారు.

మరోవైపు గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులు ఒక్కటి డా దెబ్బతినలేదని, కానీ బీఆర్ఎస్ నాయకులు రూ. 27,000 కోట్లతో అయిపోయే ప్రాజెక్టును రూ. 1,47,000 కోట్లకు పెంచి, కట్టక కట్టక కట్టిన కాళేశ్వరాన్ని ల్చేశారని మండిపడ్డారు. హరీష్ రావు అబద్దాలన్నీ ప్రోగేసి మాట్లాడుతున్నారని, బీఆర్ఎస్ చేసిన అప్పులు, వడ్డీలు కడుతూనే తాము ఉద్యోగుల బిల్లులు క్లియర్ చేస్తూ సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ నాయకుల భవిష్యత్తు అయిపోయిందని, వారు మళ్లీ మాయమాటలతో ఊళ్లలోకి వస్తే కాంగ్రెస్ కార్యకర్తలు ఊరుకోరని, తరిమి తరిమి కొడతారని భట్టి విక్రమార్క హెచ్చరించారు.

ఫిల్మ్ నగర్‌లో నటుడి ఇంట్లోకి దూసుకొచ్చిన కారు

- మద్యం మత్తులో ర్యాష్ డ్రైవింగ్ చేసిన యువకులు

ప్రజానావ, హైదరాబాద్ : హైదరాబాద్ ఫిలింనగర్‌లో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం కలకలం రేపింది. అతివేగంగా దూసుకొచ్చిన ఓ కారు అదుపుతప్పి నేరుగా టాలీవుడ్ నటుడు ధర్మ నివాసంలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఇంటి గేటు, ప్రహరీ గోడ ధ్వంసమయ్యాయి. అయితే ఇంట్లో ఉన్న వారికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ప్రాథమిక సమాచారం ప్రకారం.. కారులో ప్రయాణిస్తున్న యువకులు అతివేగంగా వాహనాన్ని నడపడంతో డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. దీంతో కారు రోడ్డుపై నుంచి నేరుగా నటుడు ధర్మ ఇంటి ప్రాంగణంలోకి దూసుకెళ్లింది. ప్రమాదం జరిగిన సమయంలో పెద్ద శబ్దం రావడంతో స్థానికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఘటన సమయంలో కారులో ఉన్న యువకులు మద్యం మత్తులో ఉన్నట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ఓఆర్ఆర్ ప్రమాదాల నివారణకు చర్యలు

- ప్రత్యేక దృష్టి పెట్టిన పోలీసులు
- అత్యాధునిక సాంతికతతో అరికట్టే చర్యలు

ప్రజానావ, హైదరాబాద్ : ఔటర్ రింగ్ రోడ్డుపై పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు నగర పోలీసులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను నియంత్రించడంతో పాటు ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు అత్యాధునిక సాంతికతను వినియోగించనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు టీజీఐసీసీసీలో సీపీ వీసీ సజ్జనార్ అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమన్వయ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఓఆర్ఆర్‌పై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న 80 క్రిటికల్ స్పాట్లను అధికారులు గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు ప్రమాదాల నివారణకు అవసరమైన మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. అలాగే ఏఐ ఆధారిత ఎలక్ట్రానిక్ ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిస్టమ్‌ను అమలు చేయాలని, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను ఆటోమేటిక్‌గా గుర్తించి కఠిన చర్యలు తీసుకునేందుకు తీర్మానించారు. ఈ సందర్భంగా సీపీ వీసీ సజ్జనార్ మాట్లాడుతూ.. ఓఆర్ఆర్‌పై నమోదవుతున్న ట్రాఫిక్ ఉల్లంఘనల్లో 99 శాతం రిపీటెడ్ వైలేషన్స్ ఉన్నట్లు వెల్లడించారు. తరచూ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులను ప్రత్యేకంగా గుర్తించి వారిపై నిఘా పెంచనున్నట్లు ఆయన తెలిపారు. ర్యాష్ డ్రైవింగ్, అతివేగం, లేన్ క్రమశిక్షణ పాటించక పోవడం వంటి ఉల్లంఘనలపై రాజీ లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే ఓఆర్ఆర్‌పై వాహనాలు బ్రేక్‌డౌన్ అయినప్పుడు వాటిని వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచుతున్న ట్లు అధికారులు తెలిపారు. రోడ్డు మధ్యలో వాహనాలను నిలిపివేయడం వల్ల తీవ్రమైన ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఓఆర్ఆర్‌పై వాహనాలు నిలపవద్దని వాహనదారులను పోలీసులు హెచ్చరించారు.

టీఆర్ఎస్‌ను గెలిపిస్తే అక్క రాజ్యం చూపిస్తా

- మా ప్రభుత్వంలో రైతుకు కుర్చీ వేసి గౌరవిస్తాం
- మహిళల కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రకటిస్తాం
- గిరిజనుల సమస్యలపై ఢిల్లీ దాకా కొట్లాడుతాం
- 'పాంచజన్యం'తో ముందుకెళ్తున్నాం
- టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత

ప్రజానావ, భద్రాద్రి కొత్తగూడెం: తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)కు ప్రజలు అవకాశం ఇస్తే రైతును నిజమైన రాజుగా నిలబెట్టే పాలన అందిస్తామని ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో రైతుకు ప్రత్యేక కుర్చీ ఏర్పాటు చేసి గౌరవించే విధానాన్ని అమలు చేస్తామని ప్రకటించారు. మహిళల సాధికారత కోసం వినూత్న కార్యాచరణను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. 'అన్న రాజ్యం కాదు.. అక్క రాజ్యం ఎలా ఉంటుందో చేసి చూపిస్తా' అని ఆమె పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం కొత్తగంగారం గ్రామంతో పాటు నాయకపోడు గిరిజన గ్రామాల్లో శుక్రవారం పర్యటించిన కవిత, స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ రాజకీయ ప్రయోజనాల కోసం కాదని, ప్రజల సమస్యలకు పరిష్కార మార్గాలు అన్వేషించడానికే ఈ పర్యటన చేపట్టానన్నారు. వెనుకబడిన వర్గాలు, ఆదివాసీలు, గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ రక్షణ సేనను స్థాపించామని చెప్పారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి గిరిజనుల జీవితాల్లో ఆశించిన మార్పులు రాలేదని, నిరుద్యోగం, విద్యుత్ సమస్యలు ఇంకా కొనసాగుతున్నాయని ఆమె విమర్శించారు. నాయకపోడు గిరిజనులకు చారిత్రక గుర్తింపు కల్పించాల్సిన అవసరం ఉందని, వారి హక్కుల సాధన కోసం ఢిల్లీ స్థాయిలోనూ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఆదివాసీ యువతకు బ్యాంకు రుణాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేసిన కవిత, భారీ కార్పొరేట్ రుణాలను మాఫీ చేసిన కేంద్ర ప్రభుత్వం గిరిజనులకు మాత్రం ఎందుకు రుణాలు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఆదివాసీలకు రూ.2 లక్షల నుంచి రూ.2 కోట్ల వరకు రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గిరిజన పిల్లలందరికీ ఉచిత విద్య, వైద్యం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఎస్టీల సంక్షేమానికి కేటాయించిన నిధులు దారి మళ్లుతున్నాయని ఆరోపించారు.

డిపెండెంట్ ఉద్యోగాలపై పోరాటం ఆగదు

మణుగూరులో రెండో విడత 'బాయిబాట' పర్యటనలో భాగంగా సింగరేణి పీవోసీపీ–2 గనిని సందర్శించిన కవిత, డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో తమ పోరాటం ఆగబోదని స్పష్టం చేశారు. ఈ నెల 20వ తేదీలోపు ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం ప్రకటిస్తే నిరాహార దీక్ష విరమిస్తామని, లేకపోతే గాంధేయ మార్గంలో ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. సింగరేణి కార్మికుల కుటుంబాలకు డిపెండెంట్ ఉద్యోగాలు హక్కుగా అమలు చేయాలని, ఇందుకోసం మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలియాస్ పేర్ల సమస్యను అఫిడవిట్ల ఆధారంగా పరిష్కరించాలని, సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన సుమారు రూ.50 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. అలాగే మూడు వేల ఉద్యోగాల భర్తీకి వెంటనే నోటిఫికేషన్ జారీ చేసి, నెలకు రెండుసార్లు మెడికల్ బోర్డు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నీటిపారుదల మంత్రిగా హరీశ్ చేసిందేమిటి?

హరీశ్‌రావుపై మండిపడ్డ పీసీసీ చీఫ్

ప్రజానావ, హైదరాబాద్ : మూడు నెలలు నీటిపారుదల మంత్రిగా అవకాశం ఇస్తే నీటి సమస్యను పరిష్కరించి చూపిస్తానంటూ బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ముందు ఆయన కాంగ్రెస్లో చేరితే ఆ తరవాత ఆలోచిస్తామని అన్నారు. శుక్రవారం గౌడ్ వూడియాతో మాట్లాడుతూ.. హరీశ్ రావు నిజంగా కాంగ్రెస్లోకి వస్తానంటే పార్టీలో చర్చిస్తామన్నారు. పొలిటికల్ ఎఫైర్స్ కమిటీలో చర్చించి హరీశ్‌ను చేర్చుకోవాలా? వద్దా? అని నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. పదేండ్లు ఏం చేయని వారు మూడు నెలల సమయంలో ఏం చేస్తారని అన్నారు. హరీశ్‌రావు పదేళ్లు మంత్రిగా ఉండి ఏం చేశారు? ఆయన జలవనరులశాఖ మంత్రిగా ఉన్నప్పుడు నిర్మించిన ప్రాజ్టె కుంగింది.. దాని గురించి ఏం చెప్పాలి. పదేళ్లు మంత్రిగా ఉంటూ ఏం చేశారు?.. మళ్లీ మూడు నెలలు ఎందుకు? బీఆర్ఎస్ పార్టీ నిధులపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత చేసిన ఆరోపణల్లో నిజముంది. ఒక ప్రాంతీయ పార్టీకి రూ.1,400 కోట్లు ఎలా వచ్చాయి? హరీశ్‌రావు కాంగ్రెస్లోకి వస్తానంటే కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం.' అని మహేశ్‌కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. పార్టీలో అందరూ సమానమే అని తేల్చిచెప్పారు. క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బిజీగా ఉండడం వల్ల ఇద్దరు సీనియర్ నాయకులను నియమించామని అన్నారు. సస్పెండ్ చేయడమే పరిష్కారం కాదన్నారు. వరంగల్‌లో మంత్రి కొండా సురేఖ – ఎమ్మెల్యే కడియం శ్రీహరి, తుంగతుర్తిలో నేతల మధ్య నెలకొన్న వివాదాలను పరిష్కరిస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. దీనిపై ఇప్పటి ఇద్దరు సీనియర్లను పరిశీలకులుగా నియమించామని చెప్పారు.

ఎంఎస్, బీఎస్ మక్తావాసులకు హైడ్రా అభయం

- దుష్ప్రచారాలు నమ్మొద్దు
- పేదల ఇళ్ల జోలికి హైడ్రా వెళ్లదు
- హైడ్రా కమిషనర్ రంగనాథ్

ప్రజానావ, ఖైరతాబాద్ : ఖైరతాబాద్‌లోని రాజ్ భవన్ ఎదురుగా హుస్సేన్‌సాగర్‌కు ఆనుకుని ఉన్న ఎంఎస్ మక్తా, బీఎస్ మక్తా ప్రాంతాల నివాసితులకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ భరోసా ఇచ్చారు. పేదల ఇళ్లను కూల్చే ఉద్దేశం హైడ్రాకు గానీ, రాష్ట్ర ప్రభుత్వానికి గానీ లేదని శుక్రవారం స్పష్టం చేశారు. హుస్సేన్‌సాగర్ ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న ఇళ్లను తొలగిస్తారంటూ జరుగుతున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ఆయన ప్రజలకు సూచించారు. కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, అలాంటి ప్రచారాలను విశ్వసించవద్దని హితవు పలికారు. హుస్సేన్‌సాగర్ ఎఫ్‌టీఎల్ పరిధిలోని ఇళ్లకు హైడ్రా నోటీసులు ఇచ్చిందంటూ తప్పుడు ప్రచారం చేయడమే కాకుండా, అమాయక ప్రజలను ముందుంచి నెక్లెస్ రోడ్ ఎంఎంటీఎస్ స్టేషన్ వద్ద ఆందోళనలు చేయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానిక ప్రాంతాలను సందర్శించిన కమిషనర్ ప్రజలతో నేరుగా మాట్లాడి అపోహలను నివృత్తి చేశారు. హైడ్రా ఏర్పాటుకు ముందే ఉన్న నివాసాల విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అంబర్‌పేటలోని బతుకమ్మకుంట చెరువు పునరుద్ధరణ సమయంలో కూడా పేదల నివాసాలను తొలగించకుండా అభివృద్ధి పనులు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే రామంతాపూర్ పెద్ద చెరువు పరిధిలో నివసిస్తున్న పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్ల మంజూరుకు సిఫారసు చేసినట్లు తెలిపారు. హైడ్రా కమిషనర్ వివరణతో స్థానికులు ఊరట వ్యక్తం చేశారు. ప్రజల ఇళ్ల జోలికి వెళ్లబోమని స్పష్టంగా చెప్పినందుకు సంతోషం వ్యక్తం చేశారు.

ఖైరతాబాద్‌లోని బంజారాహిల్స్ సాగర్ సొసైటీ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం సర్ రెన్యుమరేషన్ ఫామ్‌ను స్వీకరించి, పూర్తి వివరాలను నింపి సంబంధిత అధికారులకు అందజేస్తున్న ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పాల్గొని, అవసరమైన వివరాలను సకాలంలో సమర్పించి ఓటరు జాబితా ప్రక్రియను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

– ప్రజానావ, ఖైరతాబాద్

దంపతుల మిస్సింగ్ కేసులో కొత్త కోణం

- అధిక వడ్డీ ఆశతో 50 కోట్లు ముంచినట్లు వెల్లడి

ప్రజానావ, హైదరాబాద్ : హైదరాబాద్‌లోని చెర్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో స్విట్జర్లాండ్‌కు వెళ్లినట్లు చెప్పి అదృశ్యమైన దంపతుల వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. తొలుత మిస్సింగ్ సుగా నమోదైన ఈ ఘటనలో తాజాగా భారీ ఆర్థిక మోసం ఆరోపణలు వెలుగులోకి రావడంతో పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం.. పబ్బా చంద్రశేఖర్ (51), ఆయన భార్య పబ్బా స్వప్న (42) జూన్ 22న స్విట్జర్లాండ్‌కు వెళ్తున్నట్లు కుటుంబ సభ్యులకు చెప్పి ఇంటి నుంచి బయలుదేరారు. అయితే ఆ తర్వాత జూలై 8 వరకు వారు కుటుంబ సభ్యులను ఫోన్ లేదా ఇతర మార్గాల్లో సంప్రదించ లేదు. ఇద్దరి మొబైల్ ఫోన్లు డా స్విచ్ఛాఫ్‌లో ఉండటంతో అనుమానం వ్యక్తం చేసిన వారి కుమార్తె పబ్బా శ్రేయ చెర్లపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు మిస్సింగ్ సునమోదు చేసి దంపతుల ఆచూకీ కోసం దర్యాప్తు ప్రారంభించారు. ఈ సులో తాజాగా మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. వారం రోజుల క్రితమే పబ్బా చంద్రశేఖర్ దంపతులపై పలువురు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఎక్కువ వడ్డీ ఇస్తామని, వివిధ పెట్టుబడి పథకాల పేరుతో డబ్బులు పెట్టిస్తామని చెప్పి సుమారు రూ.50 కోట్ల వరకు వసూలు చేసి మోసం చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు. హైదరాబాద్‌లో పలువురి నుంచి భారీ మొత్తంలో డబ్బులు సేకరించిన అనంతరం పబ్బా చంద్రశేఖర్ దంపతులు స్విట్జర్లాండ్‌కు వెళ్లి అక్కడే తలదాచుకున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. మిస్సింగ్‌గా కనిపిస్తున్న ఈ ఘటన వెనుక ఆర్థిక నేరం కోణం డా ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. దంపతులు నిజంగా స్విట్జర్లాండ్‌కు వెళ్లారా.? ప్రస్తుతం ఎక్కడ ఉన్నారు.? వారు దేశం విడిచి వెళ్లడానికి ముందు ఆర్థిక లావాదేవీలు ఎలా జరిగాయి.? అనే అంశాలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. అలాగే మోసం ఆరోపణలపై వచ్చిన ఫిర్యాదులను డా పరిశీలిస్తూ.. ఈ రెండు సుల మధ్య సంబంధం ఉందా అనే దిశగా దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు దంపతుల ప్రయాణ వివరాలు, బ్యాంకు లావాదేవీలు, బాధితుల ఫిర్యాదులు, విదేశీ ప్రయాణ రికార్డులను పరిశీలిస్తూ సును ఛేదించే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఈ వ్యవహారం హైదరాబాద్‌లో సంచలనంగా మారింది.



40 ఏళ్ల తర్వాత

న్యూజిలాండ్‌కు భారత ప్రధాని

- ఆక్లాండ్‌కు చేరుకున్న ప్రధాని మోదీ
- నేడు న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్‌తో ద్వైపాక్షిక చర్చలు
- వాణిజ్యం, రక్షణ, అణుశక్తి, ఇండో– పసిఫిక్ సహకారంపై కీలక చర్చలకు అవకాశం

ఆక్లాండ్: భారత ప్రధాని నరేంద్ర మోదీ మూడు దేశాల పర్యటనలో చివరి దశగా శుక్రవారం న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్‌కు చేరుకున్నారు. దాదాపు 40 ఏళ్ల తర్వాత భారత ప్రధాని న్యూజిలాండ్‌లో పర్యటించడం విశేషం. విమానాశ్రయంలో న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ స్వాగతం పలికారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా మోదీ–లక్సన్ సమావేశమై ద్వైపాక్షిక సంబంధాల విస్తరణ, వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, విద్య, క్రీడ లు, సాంస్కృతిక సహకారం, ప్రజల మధ్య సంబం ధాల బలోపేతంపై చర్చించనున్నారు. అలాగే ఆక్లాం డ్‌లో భారతీయ ప్రవాసులను ఉద్దేశించి మోదీ ప్రసంగించనున్నారు. లక్సన్ గత ఏడాది భారత్ పర్యటనతో ప్రారంభమైన ద్వైపాక్షిక సంబంధాల పురోగతికి ఈ పర్యటన మరింత బలం చేకూరుస్తుం దని కేంద్ర విదేశాంగ శాఖ తెలిపింది. మోదీ పర్యటన సందర్భంగా ఆక్లాండ్‌లోని ప్రసిద్ధ స్కై టవర్‌ను భారత–న్యూజిలాండ్ స్నేహానికి ప్రతీకగా ప్రత్యేకంగా వెలుగులతో అలంకరించారు. ఇండోనేషి యా, ఆస్ట్రేలియా పర్యటనల అనంతరం మోదీ న్యూజిలాం డ్‌కు చేరుకున్నారు. ఆస్ట్రేలియాతో పౌర అణుశక్తి, సముద్ర భద్రత సహా పలు కీలక ఒప్పందాలు కుదురగా, ఇండోనేషియాతో ఖనిజాలు, సముద్ర భద్రత తదితర రంగాల్లో 14 ఒప్పందాలు కుదిరాయి. న్యూజిలాండ్ పర్యటనతో మూడు దేశాల విదేశీ పర్యటన ముగియనుంది.

కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

- హరీష్ రావు అసమర్థుడని ఆనాడే గుర్తించిన కేసీఆర్
- హుజూర్ నగర్‌లో మోడల్ కాలనీకి మంత్రి ఉత్తమ్ శంకుస్థాపన

ప్రజానావ, నల్లగొండ : కాళేశ్వరం ప్రాజెక్టు లిపోవడానికి ప్రధాన కారణం వలం బీఆర్ఎస్ పార్టీయేనని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఎక్కువ మొత్తం ఖర్చు పెడితే.. ఎక్కువ కమిషన్ వస్తుందనే దురాశతోనే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరును తొలగించి కాళేశ్వరం అని పేరు మార్చారని ఆరోపించారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీష్ రావుపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఇరిగేషన్ శాఖ మంత్రిగా నువ్వు పనికిరావని వూ మామే నిన్ను పదవి నుంచి తీసివేసి సర్టిఫికెట్ ఇచ్చాడు కదా' అంటూ ఎద్దేవా చేశారు. రూ. 38 కోట్లతో తమ్మిడి హెట్టి ప్రాజెక్టు చేపట్టి కనీసం పూర్తి చేయలేక పోయా రని మండిపడ్డారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్‌లో రూ. 20 కోట్లతో నిర్మిస్తున్న మోడల్ కాలనీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన.. బీఆర్ఎస్ నేతలపై, ముఖ్యంగా మాజీ మంత్రి హరీష్ రావుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కవిత ఆన్ రికార్డ్‌గా చెప్పిన 1400 కోట్ల కమిషన్ వ్యవహారాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. కనీసం మట్టి పరీక్షలు కూడా నిర్వహించకుండా, అధికారులు సూచించిన చోట కాకుండా ఐదు కిలోమీటర్ల దూరంలో, ఇసుకపై పునాది వేయడం వల్లే ప్రాజెక్టు లిపోతుందని సేఫ్టీ కంట్రోల్ ముందే హెచ్చరించినా బీఆర్ఎస్ వినలేదని ఉత్తమ్ మండిపడ్డారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ టీమ్ హెచ్చరించి నా పట్టించుకోకుండా.. ఇప్పుడు కాంగ్రెస్పై నిందలు వేయడం సరికాదన్నారు. సూర్యా పేటకు వస్తున్న నీళ్లు ఎస్సారెస్పీ స్టేజ్–2 ద్వారా వస్తున్నాయ ని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒక్కసారి డా కాళేశ్వరం నీళ్లు వదల్లేదని స్పష్టం చేశారు. తెలంగాణను అప్పులమయం చేసిన బీఆర్ ఎస్ తప్పులను సరిదిద్దుతూ.. డ్యామ్ సేఫ్టీ అధికారుల సూచనల మేరకు ప్రాజెక్ట్ పనులను పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు.

ఆయిల్ పామ్‌తో కోతుల బెడద ఉండదు

- ప్రతి గ్రామంలో కనీసం వంద ఎకరాల్లో సాగు చేయాలి
- రైతులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచన

National Mission on Edible Oils-Oil Palm (NMEO-OP)
A OIL PALM PLANTATION PROGRAMME
ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ ప్రోగ్రాం
0-07-2026
అక్కన్నపేట, జి॥ సిద్దిపేట.
PREMIER

ప్రజానావ, సిద్దిపేట : ఆయిల్ పామ్ డిమాండ్‌కి తగ్గ ఉత్పత్తి లేదని.. రైతులు ఆ సాగు వైపు మొగ్గు చూపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా కోతుల బెడద ఉండదని.. వాతావరణ మార్పుల ఇబ్బంది ఉండదని చెప్పుకొచ్చారు. నర్మెటలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలో 50 వేల ఎకరాలు ఆయిల్ పామ్ సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని.. ఇప్పుడు 14 వేల ఎకరాలకు పైగా సాగు జరుగుతోందని మంత్రి తెలిపారు. ఆయిల్ పామ్ సాగు పెంచడానికి 5 ఎకరాలపైన ఉన్న రైతులతో సమావేశం ఏర్పాటు చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం జనగామ గ్రామంలో మెగా పామ్ ఆయిల్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ.. ఒక్కో చిన్న గ్రామంలో 100 ఎకరాల ఆయిల్ పామ్ సాగు దాటిస్తే రూ.5 లక్షలు, పెద్ద గ్రామాల్లో 200 ఎకరాలపైన సాగు ప్రోత్సహిస్తే రూ.10 లక్షల అభివృద్ధి ప్రోత్సాహకాలు అందిస్తామని వెల్లడించారు. ఎల్‌నినో రాబోతోందని.. తీవ్ర కరవు కాటకాలు వర్షాభావ పరిస్థితులు ఉంటాయని మంత్రి తెలిపారు. దీంతో రైతులు ఆరు తడి పంటలు వేసుకోవాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా రైతాంగం గురించి ఆలోచించే వారు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించాలని పొన్నం ప్రభాకర్ సూచించారు. దేశానికి ఆయిల్ పామ్ అత్యవసరమని మంత్రి వివేక్ వెంకట స్వామి అన్నారు. ఇరాన్ యుద్ధం వల్ల ధరలు పెరుగుతున్నాయని.. ఆయిల్ పామ్ దిగుమతి చేసుకుంటే ఇబ్బందులు తప్పవని.. అందుకోసం సొంతంగా ఉత్పత్తి పెంచాలని కోరారు. గత సంవత్సరం కాళేశ్వరం ప్రాజెక్ట్ లేనప్పటికీ 25 శాతం అదనంగా వడ్లు కొనుగోలు చేయడం జరిగిందని చెప్పారు. ఆయిల్ పామ్‌కు పెద్దగా నీళ్లు అవసరం లేదన్నారు. చెన్నూరులో కూడా ఆయిల్ పామ్ సాగు వైపు చూస్తున్నారన్నారు '100 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేసిన గ్రామాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ రూ.5 లక్షలు ప్రోత్సాహకం ఇస్తే.. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా నేను డా రూ.5 లక్షలు ఇస్తాను' అని మంత్రి వివేక్ ప్రకటించారు.

భద్రాచలం రాముడిపై ఆన.. 117 సీట్లు గెలుస్తాం

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రంలో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా కొనసాగుతోందని చెప్పారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్‌కు భిన్నంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగంగా చేపడుతున్నామని వివరించారు.

హరీశ్‌రావుకు సవాల్

హరీశ్‌రావు బీజేపీతో చర్చలు జరుపుతున్నారో లేదో భద్రాచలం శ్రీరాముడిపై ఒట్టేసి చెప్పాలని సీఎం సవాల్ విసిరారు. బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని కేసీఆర్‌పై ఒట్టేసి ప్రకటించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆ పార్టీ నాయకులే చెబుతున్నారని విమర్శించారు. కన్నెపల్లి పంప్‌హౌస్‌లను ప్రారంభించాలన్న బీఆర్ఎస్ డిమాండ్‌పై స్పందించిన సీఎం, వాటిని ప్రారంభిస్తే భద్రాచలం శ్రీరామాలయం సహా 44 గ్రామాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజల ప్రాణాలను పణంగా పెట్టే నిర్ణయాలు తమ ప్రభుత్వం తీసుకోదని స్పష్టం చేశారు.

Sree Venkateshwara Travels

ఆయిల్ పామ్ సాగుపై రైతులకు విజ్ఞాన యాత్ర

ప్రజానావ, సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై ఆసక్తి ఉన్న రైతులకు శుక్రవారం విజ్ఞాన యాత్ర నిర్వహించారు. గోద్రెజ్ ఆగ్రోవెట్ సంస్థ సహకారంతో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన 22 మంది రైతులను ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలంలోని ఆయిల్ పామ్ తోటల సందర్శనకు తీసుకెళ్లారు. జాతీయ ఆయిల్ పామ్ మిషన్ (ఎన్ఎంఈఓ–ఓపీ) కార్యక్రమంలో భాగంగా రైతులకు ఆయిల్ పామ్ సాగుపై క్షేత్రస్థాయి అవగాహన కల్పించడం, శాస్త్రీయ సాగు విధానాలను పరిచయం చేయడం, ఇతర ప్రాంతాల్లో విజయవంతంగా సాగు చేస్తున్న రైతుల అనుభవాలను తెలుసుకునే అవకాశాన్ని కల్పించడమే ఈ విజ్ఞాన యాత్ర ముఖ్య ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. రైతులు ఆయిల్ పామ్ తోటలను ప్రత్యక్షంగా సందర్శించి మొక్కల పెంపకం, తోటల నిర్వహణ, ఎరువుల యాజమాన్యం, నీటి నిర్వహణ, పంట సంరక్షణ, దిగుబడులు, తాజా పండ్ల గుత్తుల కోత, రవాణా, ప్రాసెసింగ్, మార్కెటింగ్ అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన పొందారు. అలాగే ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులతో ముఖాముఖి సమావేశమై సాగు విధానాలు, నిర్వహణ, ఆదాయం, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారాలపై చర్చించారు. ఈ పరస్పర చర్చలు రైతుల్లో ఆయిల్ పామ్ సాగుపై మరింత విశ్వాసాన్ని పెంపొందించాయని అధికారులు తెలిపారు. విజ్ఞాన యాత్రను ఉద్యాన అధికారి కె. మౌనికా రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఆయిల్ పామ్ దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందించే వాణిజ్య పంట అని, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, ప్రోత్సాహకాలను రైతులు సద్వినియోగం చేసుకుని శాస్త్రీయ పద్ధతులతో సాగు విస్తరించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో గోద్రెజ్ ఆగ్రోవెట్ సంస్థ ఏజీఎం ఈశ్వర్ రెడ్డి, సంస్థ ప్రతినిధులు, సంగారెడ్డి జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

లాంగ్ పెండింగ్ కేసులపై దర్యాప్తును ముమ్మరం చేయాలి

వనపర్తి సీఐ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఎస్పీ

ప్రజానావ, ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో: పోలీసు కార్యాలయాల పనితీరే ప్రజల విశ్వాసానికి పునాది అని వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం ఆమె వనపర్తి సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించారు. ముందుగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం కార్యాలయంలోని క్రైం డైజెస్టర్, విలేజ్ రోస్టర్, పిటిషన్ రిజిస్టర్లను, పెండింగ్ కేసుల ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. లాంగ్ పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, దర్యాప్తును వేగవంతం చేయాలని సీఐని ఆదేశించారు. ప్రజల ఫిర్యాదులను త్వరితగతిన, పారదర్శకంగా పరిష్కరించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డీఎస్పీ గిరిబాబు, సీఐ సుగంధ రత్నం, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్యాధికారమే

సామాజిక న్యాయానికి మార్గం

- రాష్ట్ర బీసీ,ఎస్సీ, ఎస్టీ జేఏసీ చైర్మన్ డాక్టర్ విశారదన్ మహారాజు

ప్రజానావ, భద్రాచలం : ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర బీసీ–ఎస్సీ–ఎస్టీ జేఏసీ చైర్మన్ డాక్టర్ విశారదన్ మహారాజు శుక్రవారం భద్రాచలంలో పర్యటించారు. స్థానిక హరిత హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం హరిత హోటల్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ విశార దన్ మహారాజు మాట్లాడుతూ, దేశ జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో సముచిత ప్రాతినిధ్యం లభించినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం బలపడుతుందని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తిస్థాయిలో అమలు చేసి బహుజన వర్గాలకు రాజ్యాధికారం దక్కేలా రాజకీయ చైతన్యం పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమానత్వం, సామాజిక న్యాయం, స్వాభిమానం సాధన కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విద్య, ఉపాధి, భూమి, రాజకీయ పదవులు, పాలనలో భాగస్వామ్యం వంటి అన్ని రంగాల్లో బహుజన వర్గాలకు తగిన అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. రాజ్యాంగ పరిరక్షణతో పాటు సామాజిక న్యాయం కోసం ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు రవ్వ భద్రమ్మ, మండల కన్వీనర్ ఏర్పుల వెంకన్న, మాదిగ జాగృతి సంఘం జిల్లా కన్వీనర్ ముదిగుండ్ల వేణు మహారాజ్, కో–కన్వీనర్ కొప్పుల వెంకట మహారాజ్, దుమ్ముగూడెం మండల కన్వీనర్ క్రాంతి, దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ముద్దా పిచ్చయ్య, బీసీ–ఎస్సీ–ఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి రాంబాబు, తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షుడు గురజాల వెంకటేశ్వర్లు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రకాశ్‌రాజ్‌కు బెయిల్

- బహుళ ఓటరు గుర్తింపు కార్డుల కేసులో ఊరట

బెంగళూరు: బహుళ ఓటరు గుర్తింపు కార్డులు కలిగి ఉన్నారనే ఆరోపణలతో నమోదైన కేసులో ప్రముఖ నటుడు ప్రకాశ్‌రాజ్‌కు బెంగళూరులోని న్యాయస్థానం శుక్రవా రం షరతులతో కూడిన బెయిల్ మం జూరు చేసింది. గతంలో జారీ చేసిన బెయిల్ లేని అరెస్ట్ వారెంట్‌ను వెనక్కి తీసుకోవాలని ఆయన తరఫు న్యాయవాది చేసిన విజ్ఞప్తిని కోర్టు ఆమోదిస్తూ రూ.4 వేల పూచీకత్తు సమర్పించాలని ఆదేశించింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బెంగళూరు సెంట్రల్ నుంచి పోటీచేసిన ప్రకాశ్‌రాజ్ పేరు కర్ణాటక, తమిళ నాడు, తెలంగాణ రాష్ట్రాల్లోని నాలుగు వేర్వేరు ఓటరు జాబితాల్లో నమోదైందంటూ 2023లో ప్రైవేట్ ఫిర్యాదు దాఖలైంది. అయితే, వారెంట్ అందలేదని, మీడియా కథనాల ద్వారా విషయం తెలుసుకొని స్వచ్ఛందం గా కోర్టుకు హాజరైనట్లు ప్రకాశ్‌రాజ్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు.

చండూరులో విద్యుత్ శాఖ డీఈ కార్యాలయం ఏర్పాటు చేయాలి

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

ప్రజానావ, మునుగోడు : చండూరులో విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ (డీఈ) కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కోరారు. ఈ విషయమై విద్యుత్ శాఖ సీఎండీకి ఫోన్ చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. శుక్రవారం మునుగోడులోని క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన నియోజకవర్గంలోని విద్యుత్ సమస్యలపై చర్చించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, ప్రస్తుతం ఉన్న సిబ్బందితో రైతులు, వినియోగదారులకు సేవలు అందించడం కష్టంగా మారిందని తెలిపారు. దీంతో ఉద్యోగులపై పని భారం పెరిగిందని, వీలైనంత త్వరగా ఖాళీలను భర్తీ చేయాలని సూచించారు. లో వోల్టేజ్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, మునుగోడు నియోజకవర్గంలో జరుగుతున్న రోడ్ల విస్తరణ పనులకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో నల్గొండ జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస్, డీఈలు ప్రసాద్, బాల్య నాయక్, ఏడీఈలు నాగేశ్వరరావు, సాగర్ రెడ్డి, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

ఇరాన్‌కు అమెరికా అల్టిమేటం

- హర్మూజ్‌లో నౌకలపై దాడులు ఉండవని బహిరంగ ప్రకటన చేయాలని డిమాండ్
- జలసంధిపై పూర్తి నియంత్రణ తమదేనని తేల్చిచెప్పిన టెహ్రాన్

వాషింగ్టన్: ప్రపంచ ఇంధన రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణించే నౌకలపై ఇకపై ఎలాంటి దాడులు జరగవని ఇరాన్ బహిరంగంగా ప్రకటించాలని అమెరికా డిమాండ్ చేసింది. తాత్కాలిక కాల్పుల విరమణ అమలులో ఉన్నప్పటికీ, టెహ్రాన్‌లో కొనసాగుతున్న అంతర్గత అధికార పోరు కారణంగా శాశ్వత ఒప్పందం కుదరడం క్లిష్టంగా మారిందని అమెరికా సీనియర్ అధికారులు వెల్లడించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌తో చర్చలు కొనసాగించాలని నిర్ణయించినప్పటికీ, ఒప్పందం కోసం పరిమిత గడువే నిర్దేశించారని అధికారులు తెలిపారు. చర్చలు విఫలమైతే అమెరికా వద్ద అనేక ప్రత్యామ్నాయాలు సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన దాడులు కాల్పుల విరమణను భంగపరిచేందుకు ఇరాన్‌లోని కఠినవాద వర్గాలు చేసిన ప్రయత్నాల ఫలితమేనని ఆరోపించారు.

హక్కు మాదే..

హర్మూజ్ జలసంధికి సంబంధించిన అన్ని నిర్ణయాలు పూర్తిగా ఇరాన్ పరిధిలోనే ఉంటాయని ఐక్యరాజ్యస మితిలో ఆ దేశ రాయబారి అమీర్ సయీద్ ఇరవానీ స్పష్టం చేశారు. బాహ్య దేశాల జోక్యం తాత్కాలిక ఒప్పందానికి విఘాతం కలిగిస్తుందని, సముద్ర రవాణా భద్రతకు ముప్పుగా మారుతుందని హెచ్చరిం చారు. జలసంధిపై పూర్తి నియంత్రణ తమదేనని, అక్కడ ప్రయాణించే నౌకల నుంచి రుసుములు వసూలు చేసే హక్కు కూడా ఇరాన్‌కే ఉందని పేర్కొన్నారు. ఇదిలాఉంటే అమెరికా దాడులు ముగిశాయని ప్రకటించిన తర్వాత కూడా ఇరాన్‌లోని పలు ప్రాంతాలపై వైమానిక దాడులు కొనసాగాయి. వాటికి ఎవరూ బాధ్యత స్వీకరించలేదు. మరోవైపు ఇరాన్ బహ్రెయిన్, జోర్డాన్, కువైట్, ఖతార్‌లపై క్షిపణి దాడులు జరపడంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. పరిస్థితిని చక్కదిద్దేందుకు ఒమన్, ఖతార్, పాకిస్థాన్ మధ్య వర్తిత్వ ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి.

కూకట్‌పల్లి ముత్తూట్‌లో భారీ మోసం

- ఖాతాదారుల బంగారానికి రెక్కలు
- పక్కదారి పట్టించిన మేనేజర్ ప్రియాంకరెడ్డి
- రంగంలోకి దిగి దర్యాప్తు చేపట్టిన పోలీసులు

ప్రజానావ, హైదరాబాద్ : హైదరాబాద్ పీహెచ్‌బీ పీఎస్ పరిధిలో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. ముత్తూట్ ఫైనాన్స్ మేనేజర్ ప్రియాంకరెడ్డి వినియోగదారుల బంగారాన్ని మరో సంస్థలో తాకట్టుపెట్టారు. తద్వారా కోట్ల రూపాయల దారి మళ్లించినట్లు సమాచారం. ఈ మోసానికి పాల్పడ్డట్లు గుర్తించడంతో వ్యవహారం బయటపడింది. తాకట్టుపెట్టిన బంగారం ఇప్పించాలని పలువురు వినియోగదారులు ప్రియాంకను నిలదీశారు. ఆమె పొంతనలేని సమాధానాలు చెప్పడంతో భారీ మోసం బయటపడింది. ఈ ఘటనపై పీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌లో వినియోగదారులు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కవాడిగూడకు చెందిన ప్రియాంకరెడ్డి.. పీహెచ్‌బీ ఆరో ఫేజ్‌లోని ముత్తూట్ ఫైనాన్స్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్నారు. ముత్తూట్‌లో బంగారం డిపాజిట్ చేస్తే రూ.1.40 వడ్డీకి రుణాలు ఇస్తుంటారు. ప్రియాంక మాత్రం 50 పైసల ఇస్తానని నమ్మబలికి వినియోగదారులను బురిడీ కొట్టించింది. ఆ వడ్డీ ముత్తూట్‌కు కాకుండా సొంత ఖాతాకు జమచేయించుకునేది. తీసుకున్న రుణంపై టాపప్ ఇప్పిస్తానంటూ ఓటీపీలు చెప్పించుకుని మరో మోసానికి తెరలేపింది. టాపప్ ద్వారా వచ్చే డబ్బును వినియోగదారులకు చేరకుండా తన ఖాతాలోకి మళ్లించుకునేది. ఈ క్రమంలో తనతో పాటు ముత్తూట్‌లో పనిచేసేవారితో పక్కనే మరో ఫైనాన్స్ సంస్థ ప్రారంభించింది. ముత్తూట్ వినియోగదారులకు తెలియకుండానే డిపాజిట్ చేసిన బంగారు ఆభరణాలను ఆ సంస్థలో డిపాజిట్ చేయించేది. అనంతరం ఇతర సంస్థలకు అధిక వడ్డీలకు ఇస్తూ సొమ్ము చేసుకునేది. ఓ వృద్ధుడు తాను తీసుకున్న రుణం తీర్చి బంగారు ఆభరణాలు తీసుకునేందుకు గురువారం సంస్థ వద్దకు వచ్చారు. రుణం చెల్లించిన తర్వాత ఎంతకీ ఆభరణాలు ఇవ్వకపోవడంతో ఆయన ప్రియాంకరెడ్డిని నిలదీశారు. గమనించిన కొందరు వినియోగదారులు డా మేనేజర్‌ను ప్రశ్నించారు. చివరికి మోసపోయినట్లు గ్రహించి పోలీసులను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టామని ఎస్హెచ్‌వో రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆడిట్ చేయిస్తే ఎంత మోసం జరిగిందో తెలిసే అవకాశం ఉందన్నారు.

హీరో అవకాశం ఇస్తామంటూ మూడున్నర కోట్లు వసూలు

పిల్ల జమీందార్ నిర్మాత దర్శకులపై కేసు నమోదు

ప్రజానావ, హైదరాబాద్ : తెలుగు సినిమా రంగంలో హీరోగా ఎంట్రీ ఇప్పిస్తామంటూ భారీ మోసానికి పాల్పడిన వ్యవహారంలో టాలీవుడ్ హిట్ చిత్రం 'పిల్ల జమిందార్' దర్శకుడు గుడ్లూరి అశోక్ బాబు, నిర్మాత విజయలక్ష్మి లపై సైబరాబాద్ పోలీస్ పరిధిలో సు నమోదైంది. బాధితుల కథనం ప్రకారం.. ఒక యువకుడిని టాలీవుడ్‌లో హీరోగా పరిచయం చేస్తామంటూ నమ్మించిన దర్శకుడు అశోక్ బాబు, సదరు యువకుడి తల్లిదండ్రుల నుండి విడతల వారీగా దాదాపు రూ.3.5 కోట్ల రూపాయలు వసూలు చేశారు. అయితే, డబ్బులు తీసుకుని చాలా కాలం గడుస్తున్నా సినిమా ఊసే ఎత్తకపోగా, యువకుడిని హీరోగా లాంచ్ చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. దీనితో మోసపోయామని గ్రహించిన బాధితులు తమ డబ్బులను తిరిగి ఇవ్వాల్సిందిగా నిలదీశారు. తీసుకున్న భారీ మొత్తాన్ని తిరిగి ఇచ్చేందుకు డా నిరాకరించడంతో, బాధితులు న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగానికి చెందిన పోలీసులు దర్శకుడు గుడ్లూరి అశోక్ బాబుతో పాటు నిర్మాత విజయలక్ష్మి పై సు నమోదు చేశారు. ప్రస్తుతం వీరిద్దరిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు. టాలీవుడ్‌లో ఈ తరహా మోసం బయటపడటం ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాల్లో తీవ్ర సంచలనంగా మారింది.

కన్నెపల్లి పంపు హౌస్ నుంచి నీటిని ఎత్తిపోయాలి

- ప్రాణహితలో నీళ్లు పారుతున్న కనిపించడం లేదా?
- ఏపీకి సాయం చేసేందుకు రేవంత్ మిన్నకున్నారు
- యాదాద్రి కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్ మహాధర్నా

ప్రజానావ, యాదాద్రి భువనగిరి : కన్నెపల్లి పంపు హౌస్ నుంచి నీటిని ఎత్తిపోయాలని డిమాండ్ చేస్తూ యాదాద్రి కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్ పార్టీ మహాధర్నా చేపట్టింది. జిల్లా వ్యాప్తంగా భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు కలెక్టరేట్ మెయిన్ గేట్ వద్ద బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ అసమర్ధ పాలన వల్లే రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆరోపించారు. తక్షణమే నీటిని ఎత్తిపోసి రైతులను ఆదుకోవాలన్నా రు. నిరసన కార్యక్రమలో మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్,జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణా రెడ్డి,రాష్ట్ర నాయకులు, చింతల వెంకటేశ్వర్లు, క్యామ మల్లేష్, కల్లూరి రామచంద్రారెడ్డి, ఎలిమినేటి సందీప్ రెడ్డి, బీఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు మాట్లాడుతూ కన్నెపల్లి నుంచి 93.5వూటర్ల నుంచి నీటిని ఎత్తిపోసుకొనే అవకాశమున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రాణహిత జలాలను ఎత్తిపోయకుండా దిగువకు వదిలిపెడుతున్నదని మండిపడ్డారు. సీజన్ ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు సుమారు 50టీఎంసీల జలాలను దిగువకు తరలిపోయినట్టు గణాంకాలే వెల్లడిస్తున్నాయన్నారు. ఇలాంటి సమయంలో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఈ మూడు లిఫ్టుల వ్యవస్థను సురక్షితంగా తిరిగి వినియోగించుకోవడమే అత్యంత ముఖ్యమని వారు అన్నారు. ఎత్తిపోయడానికి నీళ్లే లేవంటూ సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడిన గంటల్లోనే దిగువన.. పట్టిసీమ, తాడిపూడి పంపులను ఏపీ సర్కార్ ఆన్ చేసినా గుర్తించడం లేదా అని అన్నారు. తెలంగాణలో వానల్లేక పంటలు ఎండుతున్నా, మేడిగడ్డలో ప్రాణహిత వరద పారుతున్నా గోదావరి జలాలను ఎత్తిపోయడానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతులురావడం లేదన్నారు. కానీ, అందివచ్చిన అవకాశంగా చంద్రబాబు సర్కార్ మాత్రం నీటిని లిఫ్ట్ చేయడం ప్రారంభించింది. ఆంధ్రాకు నీళ్లు పారించేందు ఇలా చేస్తున్నారన్న అనుమానాలు ఉన్నాయని అన్నారు. పట్టిసీమకు గోదావరిని పంపేందు ఇక్కడ పట్టించుకోవడం లేదా అని నిలదీసారు. రేవంత్ సర్కార్ తీరుతో ప్రాణహిత జలాలు తెలంగాణకు కాకుండా పోతున్నాయి. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తిపోయకుండా దిగువకు వదిలిపెడుతున్నది. మొత్తంగా ఏపీ కోసమే రేవంత్ సర్కార్.. కన్నెపల్లి పంపులను ఆన్‌చేయడం లేదని వారు ఆరోపించారు.

అబద్ధాలకు పేటెంట్ రేవంత్

- ఖమ్మం సభలో అబద్ధాలతో మభ్య పెట్టారు
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

ప్రజానావ, హైదరాబాద్ : ఖమ్మం జిల్లాలో నిర్వహించిన రైతు ఆశీర్వాద సభలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఘాటుగా స్పందించారు. మాట తప్పడం, పార్టీలు మారడం రేవంత్‌రెడ్డి సంస్కృతి అని.. తనది కాదని విమర్శించారు. తమ ఇద్దరి రాజకీయ చరిత్రే దీనికి నిదర్శనమన్నారు. రేవంత్‌రెడ్డిలా ఒట్టు వేసి ఓ మాట.. వేయకుండా ఓ మాట చెప్పను. భద్రాద్రి రాముడి సాక్షిగా సంపూర్ణ రుణమాఫీ చేస్తానన్న హామీ ఏమైందని నిలదీసారు. రాష్ట్రం సంగతి పక్కన పెట్టండి.. కనీసం ఖమ్మం జిల్లాలోనైనా రుణమాఫీ చేశారా అని అన్నారు. ఎందుకంత ఆవేశం, అసహనంతో రగిలిపోతున్నారని రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. కన్నెపల్లి నుంచి నీళ్లు లిఫ్ట్ చేయలేని చేతగానితనాన్ని అబద్ధాలతో కవర్ చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌పై రాజకీయంగా పోరాడండి.. రైతులపై కక్ష తీర్చుకోవద్దన్నారు.. అన్నదాతల శాపం నుంచి ఈ ప్రభుత్వం తప్పించుకోలేదని హరీశ్‌రావు అన్నారు. గోదావరిలో నీరు ఎత్తిపోసి రైతులను ఆదుకోవాల్సింది పోయి, భద్రాచలం మునుగుతదిన ఎలా చెబుతారని అన్నారు. గతంలో లేని ముప్పు ఇప్పుడే ఎందుకు వచ్చిందన్నారు.

ఫతేనగర్‌లో డ్రగ్స్ రాకెట్ బట్టబయలు

ఈగల్ ఫోర్స్ దాడిలో వ్యక్తి అరెస్ట్

ప్రజానావ, హైదరాబాద్ : బాలానగర్‌లోని ఫతేనగర్‌లో భారీ డ్రగ్స్ రాకెట్‌ను ఈగల్ ఫోర్స్ టీం శుక్రవారం బట్టబయలు చేసింది. స్థానికంగా డ్రగ్స్ విక్రయిస్తున్న ఆకాష్ అనే వ్యక్తిని ఈ టీం అరెస్ట్ చేసింది. అతడి ద్వారా మరో 29 మంది గంజాయి వినియోగదారులను అదుపులోకి తీసుకుంది. వీరందరికీ డ్రగ్ టెస్ట్ నిర్వహించారు. దీంతో వారందరికీ పాజిటివ్ వచ్చింది. అలాగే 29 మంది నుంచి 17.8 గ్రాముల గంజాయిని ఈగల్ ఫోర్స్ టీం స్వాధీనం చేసుకుంది. రూ.500కు 5 గ్రాముల చొప్పున ఈ ముఠా గంజాయి విక్రయిస్తున్నట్లు విచారణలో గుర్తించింది. పట్టుబడిన వారిలో 11 మంది సింగిల్ పేరెంట్ పిల్లలు కాగా మరో ముగ్గురు అనాథలు అని ఈ టీం వివరించింది. అలాగే ఫతేనగర్, ధూల్‌పేట్, నానక్‌రావ్‌గూడ ప్రధాన గంజాయి సరఫరా ంద్రాలుగా ఉన్నాయని ఈ విచారణలో గుర్తించారు. వీరిపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద సు నమోదు చేశారు. అయితే గంజాయి ప్యాకెట్లు విక్రయిస్తున్న 78 ఏళ్ల చంద్రమ్మ పరారీ ఉంది. ఇక పలువురు పరారీలో ఉన్నారని.. వారి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఈగల్ టీం వివరించింది. డ్రగ్స్‌పై జీరో టాలరెన్స్ కోసం హాట్‌స్పాట్లలో ఆకస్మిక దాడులు కొనసాగుతాయని ఈగల్ ఫోర్స్ స్పష్టం చేసింది. డ్రగ్స్ విక్రయంపై ఈ రోజు ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1908కు ఫిర్యాదు వచ్చింది. దీంతో ఈగల్ టీం ఈ ఆపరేషన్ చేపట్టింది.

చాదర్‌ఘాట్ డెకరేషన్ గోదాంలో అగ్నిప్రమాదం

ప్రజానావ, హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలోని చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం అగ్నిప్రమాదం సంభవించింది. చాదర్‌ఘాట్ మూసీ నది సమీపంలో ఉన్న ఓ డెకరేషన్ వస్తువుల గోదాంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గోదాంలో ప్లాస్టిక్, థర్మాకోల్, బట్టలు వంటి సులభంగా అంటుకునే డెకరేషన్ వస్తువులు భారీగా నిల్వ ఉంచడంతో.. క్షణాల వ్యవధిలోనే మంటలు గోదాం అంతటా వ్యాపించాయి. దట్టమైన పొగతో పాటు మంటలు పెద్ద ఎత్తున పైకి ఎగిసిపడటంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ప్రమాదంపై సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తమయ్యారు. రెండు ఫైరింజన్లు తక్షణమే ఘటనా స్థలానికి చేరుకున్నాయి, ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తు న్నారు. మంటలు పక్కనే ఉన్న ఇతర భవనాలకు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ప్రస్తుతం ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని ప్రాథమిక సమాచారం అందుతోంది. పోలీసులు డా ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తూ, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు.

చొరబాటుదారులపై కనికరమొద్దు

- సీఎం సువేందు అధికారి
- బీఎస్ఎఫ్‌తో సమన్వయం పెంచాలి
- బెంగాల్ సీఎం సువేందు అధికారి
- సరిహద్దు నేరాలు, అక్రమ రవాణాపై కఠిన చర్యలకు ఆదేశం
- ముర్షిదాబాద్‌లో శాంతిభద్రతలపై సమీక్ష

కోల్‌కతా: బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా సరిహద్దు దాటి వచ్చే చొరబాటుదారులపై ఎలాంటి కనికరం చూపవద్దని, వారిపై కఠినంగా వ్యవహరించాలని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి పోలీసు అధికారులను ఆదేశించారు. ముర్షిదాబాద్ జిల్లా పరిపాలనా సమీక్ష సమావేశం అనంతరం ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. సరిహద్దు ప్రాంతాల్లో చొరబాట్లను అరికట్టేందుకు సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్)తో మరింత సమన్వయంతో పనిచేయాలని పోలీసులకు సూచించారు. ఇప్పటివరకు 69 మంది చొరబాటుదారులను మాత్రమే వెనక్కి పంపారని, రాష్ట్రంలో ఇంకా వేలాది మంది అక్రమంగా ఉన్నారని పేర్కొన్నారు. బంగ్లాదేశ్ నుంచి మాదకద్ర వ్యాలు, అక్రమ మద్యం రవాణా సామాజిక సమస్యలకు కారణమవుతున్నాయని సీఎం ఆరోపించారు. సరిహద్దు ప్రాంతాల్లో మహిళలపై నేరాలు, మానవ అక్రమ రవాణా, స్మగ్లింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. గతంలో జరిగిన అల్లర్ల తరహా ఘటనలు పునరావృతం కాకుండా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. రైల్వే పట్టాలు ధ్వంసం చేయడం, ప్రభుత్వ ఆస్తులకు నిప్పంటించడం, పోలీసులపై దాడులు వంటి ఘటనలను సహించబోమని స్పష్టం చేశారు.

13న వనపర్తి కలెక్టరేట్ ముట్టడి

ప్రజానావ, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో: జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 13న వనపర్తి జిల్లా కలెక్టరేట్ ముట్టడికి టిడబ్ల్యూజేఎఫ్ పిలుపునిచ్చింది. ఈ మేరకు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జే రాము, ఏ శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందించాలని, ఇళ్ల స్థలాలు కేటాయించాలని, హెల్త్ కార్డుల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జర్నలిస్టులందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
విలేకరులు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాల్లో వేగంగా విస్తరిస్తున్న తెలుగు దినపత్రిక ప్రజానావలో
పని చేయుటకు మా సంస్థ ఆహ్వానం పలుకుతోంది
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలు,
నియోజకవర్గ కేంద్రాలు,
మండల కేంద్రాల్లో పనిచేయుటకు విలేకరులు కావలెను.
మండలాలు, అర్బన్, పట్టణ కేంద్రాల్లో
పనిచేసే వారికి కనీస అర్హత ఇంటర్మీడియట్
స్టాఫ్ రిపోర్టర్, ఆర్‌సీ ఇన్‌చార్జీలకు
కనీస అర్హత డిగ్రీ ఉండాలి
మీ బయోడేటాను ఇప్పుడే ఈ నెంబర్లకు వాట్సాప్ చేయండి
☎ 9948433277, 9014966169



ఎత్తిపోతల పంచాయితీ!

> మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తి పోయడంలో ఉన్న ఇబ్బందులు, కష్టనష్టాలను నిపుణుల కమిటీ తేల్చాల్సి ఉంది. ఎందుకంటే ఎల్‌నినో ప్రభావంతో వర్షాల జాడ లేకుండా పోయిం ది. జలాశయాలు వట్టిపోయాయి. ఎస్సారెస్పీ సహా గోదావరి బేసిన్ లోని ప్రతి జలాశయం ఇప్పటి డెడ్‌స్టోరేజీకి చేరుకు న్నాయి. వానలు కురిసే అవకాశమూ తక్కువగానే ఉన్నది. ఎగువ నుంచి వరద వచ్చే ఆశలు సన్నగిల్లు తున్నాయి. ఈ క్రమంలో కన్నెపల్లిలో పంప్‌లను ఆన్ చేసి నీటిని లిఫ్ట్ చేస్తే తద్వారా ఎల్లంపల్లి సహా మధ్యమానేరు, దిగువ మానేరు, అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, మల్కపేట తదితర రిజర్వాయర్లను నింపుకోవచ్చని బిఆర్ఎస్ వాదిస్తోంది.

కాళేశ్వరంపై దాగుడు మూతలు కొనసాగుతున్నాయి. ఎవరిది నిజం అన్నది తేలడం లేదు. అధికార కాంగ్రెస్ కాళేశ్వరం పనికిరాదని, నీరు ఎత్తిపోయడానికి లేదని చెబుతోంది. చెరువులు కుంటలు నింపాలంటే ఎత్తిపోయాల్సిందే అని విపక్ష బీఆర్ఎస్ వాదిస్తోంది. సందట్లో సడేమియ్యాలా బిజెపి గోడవాటం వాదనలు చేస్తోంది. ఇందులో ఎవరు నిజం..ఎవరు అబద్ధం అన్నది తేలాల్సి ఉంది. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తిపోయడంలో ఉన్న ఇబ్బందులు, కష్టనష్టాలను నిపుణుల కమిటీ తేల్చాల్సి ఉంది. ఎందుకంటే ఎల్‌నినో ప్రభావంతో వర్షాల జాడ లేకుండా పోయింది. జలాశయాలు వట్టిపోయాయి. ఎస్సారెస్పీ సహా గోదావరి బేసిన్‌లోని ప్రతి జలాశయం ఇప్పటి డెడ్‌స్టోరేజీకి చేరుకున్నాయి. వానలు కురిసే అవకాశమూ తక్కువగానే ఉన్నది. ఎగువ నుంచి వరద వచ్చే ఆశలు సన్నగిల్లుతున్నాయి. ఈ క్రమంలో కన్నెపల్లిలో పంప్‌లను ఆన్ చేసి నీటిని లిఫ్ట్ చేస్తే తద్వారా ఎల్లంపల్లి సహా మధ్యమానేరు, దిగువ మానేరు, అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, మల్కపేట తదితర రిజర్వాయర్లను నింపుకోవచ్చని బీఆర్ఎస్ వాదిస్తోంది. అదే విధంగా దేవాదుల నుంచి డా నీటిని ఎత్తిపోసుకొనే అవకాశమున్నా రేవంత్ సర్కార్ నీటిని లిఫ్ట్ చేయడం లేదని డా హరీశ్‌రావు అన్నారు. వలం ఎన్డీఎస్ఏ నివేదికలను సాకుగా చూపుతూ ప్రాణహిత జలాలను ఒడిసిపట్టకుండా దిగువకు వదిలిపెడుతున్నట్లు ఆరోపిస్తున్నారు.. వలం ఏపీలోని కృష్ణా డెల్టా కోసమే రేవంత్ సర్కార్ తెలంగాణ ప్రాజెక్టులను పడావు పెడుతున్నారని ఆరోపించారు డా. అయితే ఇందులో నిజమెంత అన్నది తేలాల్సి ఉంది. దీనిని ఎవరు తేల్చాలన్నది ప్రజలకు తెలియదు. ప్రస్తుతం సర్కార్ వ్యవహరిస్తున్న తీరు సైతం అందుకు బలాన్ని చేర్చుతున్నది. ఎల్ నినో సంక్షోభం నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే కన్నెపల్లి, అన్నారం, సుందిళ్ల పంపింగ్ స్టేషన్ల నుంచి నీటిని ఎత్తిపోసే చర్యలు చేపట్టి, తద్వారా పంటలు.. రైతుల ప్రయోజనాలను కాపాడాలని తెలంగాణ విశ్రాంత ఇంజినీర్ల సంఘం డిమాండ్ చేసింది. బరాజ్‌ల్లో మినిమమ్ డ్రా డౌన్ లెవల్ మేరకు జలాలను నిల్వ చేయవచ్చని, తద్వారా ఎలాంటి నష్టం వాటిల్లే అవకాశం లేదని స్పష్టంచేసింది. అదీగాక ఎస్సారెస్పీ ఎగువన, దిగువన ఎల్లంపల్లి, సుందిళ్ల, అన్నారం వరకు వరదనే లేకుండా పోయింది. కానీ మేడిగడ్డ బరాజ్ వద్ద ప్రాణహిత నుంచి ప్రవాహం కొనసాగుతున్నది. మరోవైపు కన్నెపల్లి పంప్‌హౌస్లోని మోటర్ల ద్వారా రోజుకు 2 టీఎంసీలను ఎత్తిపోసుకొనే సామర్థ్యమున్నది. మరోవైపు ఏపీ ప్రభుత్వం ఎల్ నినో నేపథ్యంలో అప్పుడే ఎత్తిపోతలను ప్రారంభించింది. గోదావరిలో వస్తున్న వరదను ఉపయోగించుకుని కృష్ణా డెల్టాకు మళ్లిస్తున్నది. పోలవరం డ్యామ్ పూర్తయ్యే వరకు కుడికాలువ ద్వారా గోదావరి జలాలను తరలించేందుకుని ఏలూరు జిల్లాలో పట్టిసీమ లిఫ్ట్ స్కీమ్‌ను ఏపీ గతంలోనే చేపట్టింది. రోజుకు 8,500 క్యూసెక్కుల జలాలను గోదావరి నుంచి లిఫ్ట్ చేసి కుడికాలువ ద్వారా కృష్ణా డెల్టా ఆయకట్టుకు 80 టీఎంసీల మేరకు సాగునీటిని అందించడం ప్రధాన లక్ష్యం. అదేవిధంగా పోలవరం కుడికాలువకు సమాంతరంగా తాడిపూడి కెనాల్‌ను సైతం ఎపి నిర్మించింది. తాడిపూడి లిఫ్ట్ ద్వారా ఇక్కడా 1,400 క్యూసెక్కులను తరలించే ఏర్పాట్లు చేసింది. ఈ రెండు కాలువల ద్వారా గోదావరి జలాలను మళ్లిస్తున్నది. ప్రస్తుతం సూపర్ ఎల్ నినో నేపథ్యంలో పొరుగున ఏపీ ప్రభుత్వం పట్టిసీమ, తాడిపూడి లిఫ్ట్‌లను ప్రారంభించింది. సామర్థ్యం మేరకు గోదావరి జలాలను ఎత్తి పోసేందుకు సిద్ధమైంది.ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వర్షాలు పడటం లేదని, మరోవైపు కేంద్ర జలసంఘం తాజా నివేదిక ప్రకారం రాష్ట్రంలోని పెద్ద ప్రాజెక్టులు, జలాశయాల్లో నీటి నిల్వలు సాధారణ స్థాయి కంటే సుమారు 16–46 శాతం తకువగా ఉన్నాయని వివరించారు. అదే సమయంలో రాష్ట్రంలో ప్రాణహిత నది మాత్రమే ఎల్లప్పుడూ ప్రవహించే నది. రాష్ట్రంలో నీరు లేని పరిస్థితిలోనూ ప్రాణహిత–గోదావరిలో వినియోగయోగ్యమైన వరద ప్రవాహాలు ఇప్పటికీ అందుబాటులో ఉన్నాయని పేర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో, మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల ఈ మూడు లిఫ్టుల వ్యవస్థను సురక్షితంగా తిరిగి వినియోగించు కోవడం అత్యంత సమంజసమని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ప్రాణహితలో వరద నీటి మట్టం మేడిగడ్డ ఎండీడీఎల్ కంటే ఎత్తుగా కొనసాగుతున్నంతకాలం, మేడిగడ్డ నుంచి కన్నెపల్లి పంప్‌స్టేషన్ నీటిని లిఫ్ట్ చేసి, అన్నారం, సుందిల్ల బరాజ్‌లను ఎండీడీఎల్ స్థాయిల వద్దే కొనసాగిస్తూ, నీటిని ఎల్లంపల్లి వరకు తరలించవచ్చని, అది హైడ్రాలిక్‌పరంగా స్థిరమైన, నమ్మకమైన విధానమని విశ్రాంత ఇంజనీర్లు స్పష్టంచేశారు. గత వరద అనుభవాల ప్రకారం, సాంతిక నియమాలకు లోబడి, జాగ్రత్తతో, సురక్షిత పద్ధతుల్లో లిఫ్టులను నడిపితే గ్రామాల ముంపు, ఆస్తి నష్టం, ప్రాణనష్టం వంటి ప్రమాదాలు లేకుండానే నీటి పంపింగ్ వ్యవస్థను సఫలీకృతంగా వినియోగించుకోవచ్చని విశ్రాంత ఇంజినీర్లు చెబుతున్నారు. అంతిమంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత ఎల్ నినో సంక్షోభం నేపథ్యంలో పంటలు, రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. ముఖ్యంగా గోదావరిలో వచ్చే వరదనీటిని కాపాడుకోవాలి. అది ఎలా చేస్తారన్నది ఆలోచన చేయాలి. ప్రస్తుత దుర్భర పరిస్థితుల్లో సాగు,తాగునీటి అవసరా ల కోసం అత్యసవర కార్యాచరణ సిద్ధం చేయాలి. అదిడా యుద్ధప్రాతి పదిక సాగాలి. అప్పుడే మనకు నీటి కష్టాలు తీరుతాయి. పదేపదే విమర్శలతో కాలయాపన చేయడం డా మంచిది కాదు. ప్రజల, రైతుల ప్రయోజనం దృష్ట్యా కార్యరంగం లోకి దిగాల్సి ఉంది.

> గత వరద అనుభవాల ప్రకారం, సాంతిక నియమాలకు లోబడి, జాగ్రత్తతో, సురక్షిత పద్ధతుల్లో లిఫ్టులను నడిపితే గ్రామాల ముంపు, ఆస్తి నష్టం, ప్రాణనష్టం వంటి ప్రమాదాలు లేకుండానే నీటి పంపింగ్ వ్యవస్థను సఫలీకృతంగా వినియోగించు కోవచ్చని విశ్రాంత ఇంజినీర్లు చెబుతున్నారు.

EDITORIAL

ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారికి శుక్రవారం లక్ష పుష్పార్చన పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రధానాలయ ముఖ మండపంలో ఉత్సవమూర్తులను వివిధ పట్టువస్త్రాలు, బంగారు, వజ్ర వైఢూర్యాభరణాలతో దివ్యంగా అలంకరించిన అర్చకులు ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. అనంతరం సుగంధ పరిమళ పుష్పాలతో పాంచరాత్రాగమ సంప్రదాయం ప్రకారం లక్ష పుష్పార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేదపండితులు, అధికారులు పాల్గొన్నారు.

– ప్రజానావ, యాదగిరిగుట్ట

రిలే నిరహార దీక్ష
ప్రధాన డిమాండ్
తల్పునూరు గ్రామాన్ని వనపర్తి జిల్లా నుండి నాగర్ కర్నూల్ జిల్లాలో కలపాలి!
రిలే నిరహార దీక్ష

వనపర్తి వద్దు.. నాగర్‌కర్నూల్ ముద్దు!

- తల్పునూరును నాగర్‌కర్నూల్ జిల్లాలో కలపాలని అఖిలపక్షం రిలే దీక్ష

ప్రజానావ, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో: తమ గ్రామాన్ని వనపర్తి జిల్లా నుండి తొలగించి, తిరిగి నాగర్‌కర్నూల్ జిల్లాలో కలపాలంటూ తల్పునూరు గ్రామ ప్రజలు, అఖిలపక్ష కమిటీ నాయకులు రిలే నిరాహార దీక్షకు దిగారు. వనపర్తి జిల్లా కేంద్రం తమ గ్రామానికి 30 కిలోమీటర్ల దూరంలో ఉండగా, నాగర్‌కర్నూల్ కేవలం 14 కిలోమీటర్ల దూరంలోనే ఉందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. విద్యా, వైద్య అవసరాలతో పాటు, రవాణా సౌకర్యాలు, వ్యవసాయ మార్కెటింగ్, విత్తనాల కొనుగోలు పరంగా కూడా నాగర్‌కర్నూల్‌తోనే తమకు దశాబ్దాల అనుబంధం ఉందని తెలిపారు. ప్రజల పరిపాలనా సౌలభ్యం కోసం, గతంలో నాగర్‌కర్నూల్ జిల్లాలోనే ఉన్న తమ గ్రామాన్ని తిరిగి అదే జిల్లాలో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ న్యాయమైన పోరాటాన్ని ప్రారంభించినట్లు గ్రామ కమిటీ స్పష్టం చేసింది.

అర్హులైన పేదలందరికీ ‘ఇందిరమ్మ ఇళ్లు’ కేటాయించాలి

- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సీపీఐ
- ఏడాదిన్నరలో పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయాలి
- కల్వకుర్తి, జూరాల పెండింగ్ పనులపై పాలకుల నిర్లక్ష్యం ఎందుకు?

భారత కమ్యూనిస్టు పార్టీ (CPI)
ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా
రాజకీయ శిక్షణ తరగతులు
CPI

ప్రజానావ, ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో: రాష్ట్రంలో అర్హులైన పేద ప్రజలందరికీ ఎలాంటి పక్షపాతం లేకుండా ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించాలని భారత కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సీపీఐ రాజకీయ శిక్షణా తరగతులు వనపర్తిలోని సురవరం సుధాకర్ రెడ్డి ప్రాంగణంలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. జూలై 10 నుండి 12 వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ శిక్షణా తరగతుల సందర్భంగా సీపీఐ నాయకులు మీడియా సమావేశంలో మాట్లాడారు.

ఇందిరమ్మ కమిటీల జోక్యం వద్దు

ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వం, ప్రస్తుతం సంక్షేమ పథకాల అమలులో రాజకీయాలకు తావిస్తోందని సీపీఐ నాయకులు ఆరోపించారు. అర్హులైన పేదలకు కాకుండా, అధికార పార్టీ నేతలు తమ అనుయాయులకే పథకాలను కట్టబెడుతున్నారని వారు మండిపడ్డారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుల ఎంపిక కోసం ఏర్పాటు చేసిన ‘ఇందిరమ్మ కమిటీల’ జోక్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, వాటి సంతకాలు ఉంటేనే ఇళ్ళు కేటాయిస్తామనే నిబంధనను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఇళ్ళ స్థలాలు లేని పేదలకు భూసేకరణ చేయాలి

గతంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఇళ్ళ స్థలాల కోసం ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన విషయాన్ని వారు గుర్తుచేశారు. నిలువ నీడ లేని, ఇళ్ళ స్థలాలు లేని పేదలందరికీ ప్రభుత్వమే స్వయంగా భూసేకరణ చేసి ఇళ్ళ స్థలాల పట్టాలు ఇవ్వాలని సీపీఐ స్పష్టం చేసింది. గుడిసెల్లో నివసిస్తున్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, సీనియర్ మంత్రులు సైతం ప్రభుత్వ నిబంధనలను పాటించేలా చూడాలని కోరారు.

పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు వరప్రదాయినిగా ఉన్న పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఏడాదిన్నర కాలపరిమితి విధించుకుని, యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సీపీఐ డిమాండ్ చేసింది. దీంతో పాటు జిల్లాలో సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, జూరాల ప్రాజెక్ట్, కోయిల్‌సాగర్, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టుల పనులను ఎందుకు పూర్తి చేయడం లేదో పాలకులు సమాధానం చెప్పాలన్నారు. ఈ ప్రాజెక్టుల పెండింగ్ పనులకు వస్తున్న అడ్డంకులను తొలగించి, తక్షణమే జిల్లాకు సాగునీరు మరియు తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని సీపీఐ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో సీపీఐ జిల్లా ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో రూ.45.15 కోట్లతో

అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్‌కు భూమిపూజ

ప్రజానావ, సిద్దిపేట : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం తోటపల్లి గ్రామంలో రూ.45.15 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) నిర్మాణ పనులకు రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట్ స్వామి శుక్రవారం భూమిపూజ చేశారు. తెలంగాణ ప్రభుత్వం–టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో ప్రభుత్వ ఐటీఐలను అత్యాధునిక సాంకేతిక శిక్షణా కేంద్రాలుగా అభివృద్ధి చేస్తూ యువతకు ప్రపంచ స్థాయి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్‌ను అన్ని రంగాల్లో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఏటీసీ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి స్థానిక యువతకు ఆధునిక సాంకేతిక శిక్షణ అందించాలని అధికారులను ఆదేశించారు. పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ కళాశాలలు, 250 పడకల ఆసుపత్రి, పీజీ మెడికల్ కళాశాల, నాలుగు లైన్ల రహదారి, అర్బన్ ఫారెస్ట్ పార్క్, ఎల్లమ్మ చెరువు పర్యాటక అభివృద్ధి వంటి పలు ప్రాజెక్టులు హుస్నాబాద్ అభివృద్ధికి దోహదపడతాయని చెప్పారు. గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల కోసం రూ.220 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. మంత్రి వివేక్ వెంకట్ స్వామి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రూ.4 వేల కోట్లతో 119 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ కేంద్రాల ద్వారా ఇండస్ట్రీ 4.0 అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇచ్చి దేశ, విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. టామ్‌కామ్ ద్వారా ఇప్పటికే వేలాది మంది విదేశీ ఉద్యోగాలకు నమోదు చేసుకున్నారని, జర్మన్ భాష, డ్రైవింగ్ శిక్షణ అందించి విదేశీ ఉపాధికి మార్గం సుగమం చేస్తున్నామని వెల్లడించారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌లో ప్రొడక్ట్ డిజైన్, మాన్యుఫాక్చరింగ్, 3డీ ప్రింటింగ్, రోబోటిక్స్, ఇండస్ట్రియల్ ఆటోమేషన్, మాన్యుఫాక్చరింగ్ ఎగ్జిక్యూషన్ సిస్టమ్స్, ఎలక్ట్రిక్ వెహికల్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ) వంటి ఆధునిక కోర్సుల్లో శిక్షణ అందించనున్నారు. ఒక్కో కేంద్రంలో 288 మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంతో పాటు ప్రతి శిక్షణార్థికి నెలకు రూ.2,000 స్టైపెండ్ అందజేయనున్నారు. కార్యక్రమంలో మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి, అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి , వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు తదితరులు పాల్గొన్నారు.

Shot on OnePlus

నంబర్ ప్లేట్ లేకుంటే సీజే!

- మహబూబ్‌నగర్‌లో ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక తనిఖీలు

ప్రజానావ, ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో: జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలో ట్రాఫిక్ సీఐ కె.రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక వాహన తనిఖీలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా నంబర్ ప్లేట్లు లేకుండా, అస్పష్టంగా ఉన్న ద్విచక్ర వాహనాలను గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చి, మోటారు వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు విధించడంతో పాటు అక్కడికక్కడే సరైన నంబర్ ప్లేట్లను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. చలానాల నుంచి తప్పించుకోవడానికి, చైన్ స్నాచింగ్‌లు వంటి నేరాలకు పాల్పడేందుకే కొందరు నంబర్ ప్లేట్లను తొలగిస్తున్నారని మండిపడ్డారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా స్పష్టమైన నంబర్ ప్లేట్ కలిగి ఉండాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

భద్రాద్రిలో వైభవంగా నిత్య కల్యాణం

ప్రజానావ, భద్రాచలం : దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం నిత్యారాధనలు వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి అర్చకులు సుప్రభాత సేవ, ఆరాధన, అర్చన, బాలభోగం తదితర నిత్యకైంకర్యాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని స్వర్ణకవచాలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. బేడా మండపంలో పుణ్యాహవాచనం, గోత్రప్రవరల పఠనంతో శ్రీ సీతారాముల నిత్య కల్యాణ మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి ఘనంగా సంధ్యా హారతి నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, స్థానిక తానీషా కల్యాణ మండపంలో స్వామివారి కొబ్బరి చిప్పల సేకరణ హక్కు, శేష వస్త్రాల లైసెన్సుల వేలం నిర్వహించినట్లు ఆలయ ఈవో కె. దామోదర్ రావు తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే అధిక పాటకు లైసెన్సులు కేటాయించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కె. దామోదర్ రావు, ఏఈవోలు శ్రవణ్ కుమార్, భవాని రామకృష్ణ, సీసీ అనిల్, ఆలయ సూపరింటెండెంట్ లింగాల సాయిబాబా, వేద పండితులు, అర్చకులు, ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

కోడేర్ పీఎస్‌లో ఎస్పీ వార్షిక తనిఖీ

ప్రజానావ, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో: స్థానిక పోలీస్ స్టేషన్‌ను నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్‌సింగ్ జి. పాటిల్ వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, రికార్డులను తనిఖీ చేసి, సిబ్బంది క్రమశిక్షణపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్టేషన్‌కు వచ్చే బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి పారదర్శక విచారణతో న్యాయం చేయాలని ఆదేశించారు. డయల్ 100/112 కాల్స్‌కు బ్లూకోల్ట్స్ సిబ్బంది వేగంగా స్పందించాలన్నారు. రౌడీషీటర్ల కదలికలపై నిఘా ఉంచాలని, విలేజ్ పోలీస్ అధికారులు గ్రామాల్లో అందుబాటులో ఉండాలని సూచించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్సై వేణుగోపాల్‌ను ఆదేశించారు. అనంతరం పీఎస్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ డీఎస్పీ బి.శ్రీనివాసులు, కొల్లాపూర్ సీఐ శంకర్ నాయక్, డీసీఆర్‌బీ ఎస్సై రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

PART - II P.S.KODAIR
BODILY OFFENCES
నాగర్‌కర్నూల్ జిల్లా పోలీస్
పోలీస్ స్టేషన్ - కోడేర్
POLICE MANUALS

రెండు రోజుల్లో డిజిటలైజేషన్ పూర్తి చేయాలి

- అధికారులకు కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశాలు జారీ

ప్రజానావ, సంగారెడ్డి : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేసి, వచ్చే సోమవారం నాటికి కనీసం 50 శాతం ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కేంద్ర ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ డా. పవన్ కుమార్ శర్మ న్యూఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ అమలు తీరుపై సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, మున్సిపల్ కమిషనర్లతో సమావేశమై జిల్లాలో పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్లకు పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను వీలైనంత త్వరగా పూరించి సంబంధిత బూత్ లెవల్ అధికారులకు (బీఎల్ఓలు) అందించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఫారాల వివరాలను నిర్దేశిత గడువులోగా డిజిటలైజ్ చేయాల్సి ఉన్నందున ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ, డిజిటలైజేషన్‌లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న ఏఈఆర్‌వోలపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, ఎస్ఐఆర్ అమలులో అలసత్వం వహిస్తే ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు తప్పవని హెచ్చరించారు. శని, ఆదివారాలు కూడా ప్రత్యేకంగా పనిచేసి రెండు రోజుల్లో 50 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి బీఎల్‌ఓకు రోజువారీ లక్ష్యాలు నిర్దేశించాలని, ఏఈఆర్‌వోలు, ఈఆర్‌వోలు పోలింగ్ స్టేషన్ వారీగా ప్రతిరోజూ సమీక్ష నిర్వహిస్తూ క్షేత్రస్థాయిలో బీఎల్‌ఓలను పర్యవేక్షించాలని సూచించారు. ఓటర్లు పూరించిన ఫారాలను ఆలస్యం చేయకుండా వెంటనే డిజిటలైజ్ చేసి రోజువారీ ప్రగతి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. వీఓఏలు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు బీఎల్‌ఓలకు సహకరించాలని, బూత్ లెవల్ ఏజెంట్లు కూడా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి ఓటర్లు పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలు సకాలంలో బీఎల్‌ఓలకు చేరేలా సమన్వయం చేయాలని కలెక్టర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ సంగీత, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అబద్ధపు ప్రచారాలతో ప్రజలను మోసం చేయలేరు

రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

ప్రజానావని, రామగుండం : బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలతో ప్రజలను మోసం చేయలేరని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిందని, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ప్రజల మద్దతు పొందుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లే ఉద్దేశంతో బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీశ్ రావు సింగరేణి బొగ్గు అంశం, కన్నెపల్లి అంశాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసి దోపిడీకి గురిచేసిన చరిత్ర గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని ఆరోపించారు. టీబీజీకేఎస్ నాయకులు మెడికల్ దందా ద్వారా కోట్ల రూపాయలు దోచుకున్న వ్యవహారంలో గత ప్రభుత్వ హయాంలోనే విజిలెన్స్ విచారణ జరిగి అరెస్టులు చేసిన విషయాన్ని ప్రజలు మరిచిపోలేదన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకే ప్రస్తుత ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకుల అబద్ధపు ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, గతంలో గడీల పాలన ఉంటే ప్రస్తుతం ప్రజాపాలన కొనసాగుతోందన్నారు. రామగుండం నియోజకవర్గంలో విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, సంక్షేమం, అభివృద్ధి రంగాల్లో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు. సమావేశంలో రామగుండం మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, సీనియర్ నాయకుడు దిటి బాలరాజు, కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీపీసీ తెలంగాణలో ఇంటర్‌లాక్డ్ లెవల్ క్రాసింగ్‌ల ప్రారంభం

ప్రజానావ, రామగుండం : ఎన్టీపీసీ తెలంగాణ ప్రాజెక్టు రామగుండం ఎంజీఆర్ రైలు నెట్‌వర్క్‌లో రూట్ రిలే ఇంటర్‌లాకింగ్ (ఆర్ఆర్ఐ) వ్యవస్థతో సమన్వయంగా పనిచేసే సిగ్నల్ అండ్ టెలికమ్యూనికేషన్ (ఎస్అండ్‌టి) ఇంటర్‌లాక్డ్ లెవల్ క్రాసింగ్‌లను విజయవంతంగా కమిషన్ చేసింది. ఈ కొత్త లెవల్ క్రాసింగ్‌లను శుక్రవారం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (రామగుండం అండ్ తెలంగాణ) చందన్ కుమార్ సమంత ప్రారంభించారు. కార్యక్రమంలో సీజీఎం (ఓ అండ్ ఎం) తెలంగాణ ముకుల్ రాయ్, జీఎం (ఓ అండ్ ఎం) రామగుండం మనీష్ అగ్రవాల్, జీఎం (ప్రాజెక్ట్) తెలంగాణ బినోయ్ జోస్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ కమిషనింగ్‌తో ఎంజీఆర్ రైలు నెట్‌వర్క్‌లో భద్రత మరింత మెరుగుపడడంతో పాటు తెలంగాణ స్టేజ్–II నిర్మాణ పనులు, ఆపరేషన్, మెయింటె నెన్స్ కార్యకలాపాలకు అవసరమైన రవాణా మరింత సాఫీగా సాగేందుకు అవకాశం ఏర్పడింది. అధునాతన రైల్వే మౌలిక సదుపాయాల ద్వారా సురక్షితమైన, సమర్థవంతమైన, విశ్వసనీయ కార్యకలాపాల నిర్వహణకు ఎన్టీపీసీ కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.

ఓబీ తరలింపులో అక్రమాలపై విచారణకు డిమాండ్

ప్రజానావ, రామగుండం : రామగుండం ఆర్జీ–2 పరిధిలోని ఓసీపీ–3లో ఓబీ మట్టి తరలింపులో వి9 కాంట్రాక్ట్ సంస్థ భారీ అక్రమాలకు పాల్పడుతోందంటూ పలువురు కార్మిక సంఘాల నాయకులు డీజీఎంఎస్, సింగరేణి సీఎండీ, విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అలాగే వి9 సంస్థలో పనిచేస్తున్న డ్రైవర్లకు ఉద్యోగ భద్రత, కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వారి కథనం ప్రకారం, ఓసీపీ–3 ఫేజ్–2లో టెండర్ నిబంధనల మేరకు లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ మట్టిని 4.5 కిలోమీటర్ల దూరంలోని ఎక్స్‌టర్నల్ డంప్‌యార్డుకు తరలించాల్సి ఉండగా, వి9 సంస్థ కేవలం 400 మీటర్ల దూరంలోని ఇంటర్నల్ డంప్‌యార్డులోనే డంపింగ్ చేస్తోందని ఆరోపించారు. ఎక్స్‌టర్నల్ డంపింగ్ చేసినట్లు రికార్డుల్లో చూపుతూ సంస్థకు కోట్ల రూపాయల నష్టం కలిగిస్తున్నారని పేర్కొన్నారు. డీజిల్, నిర్వహణ, రవాణా ఖర్చుల పేరుతో సింగరేణికి రూ.15 నుంచి రూ.20 కోట్ల వరకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఆరోపించారు. వి9 సంస్థకు కొందరు స్థానిక అధికారులు సహకరిస్తుండటంతో ఈ అక్రమాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విజిలెన్స్ విచారణ జరిపి, అక్రమాలు నిర్ధారణ అయితే వి9 సంస్థను బ్లాక్‌లిస్ట్‌లో చేర్చాలని, సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వి9 సంస్థలో పనిచేస్తున్న డ్రైవర్లకు సకాలంలో వేతనాలు చెల్లించడం లేదని, కనీస సౌకర్యాలు, ఉద్యోగ భద్రత కూడా కల్పించడం లేదని ఆరోపించారు. సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించి విచారణ జరిపి, అక్రమాల ద్వారా జరిగిన నష్టాన్ని రికవరీ చేయాలని, లేకపోతే న్యాయపోరాటం చేపడతామని కార్మిక సంఘాల నాయకులు హెచ్చరించారు.

రెండో అంతస్తు నుంచి పడి చిన్నారి మృతి

ప్రజానావ, ముథోల్ : భైంసా పట్టణంలోని రాహుల్ నగర్‌లో శుక్రవారం విషాద ఘటన చోటుచేసుకుంది. భవనం రెండో అంతస్తు బాల్కనీ నుంచి ప్రమాదవశాత్తు కిందపడడంతో రెండేళ్ల చిన్నారి కీర్తి సింగ్ మృతి చెందింది. పోలీసుల వివరాల ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన మాధవ్ సింగ్–ప్రియాంక దంపతులు భైంసా పట్టణంలోని రాహుల్ నగర్‌లో అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నారు. వారి కుమార్తె కీర్తి సింగ్ (2) ఇంటి బాల్కనీలో ఆడుకుంటున్న సమయంలో ప్రమాదవశాత్తు కిందపడింది. ఈ ఘటనలో చిన్నారికి తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.

బీఎల్ఓలు లక్ష్యంతో ముందుకెళ్లాలి

కలెక్టర్ గరిమ అగ్రవాల్

ప్రజానావ, సిరిసిల్ల : ఎస్ఐఆర్ లో భాగంగా ప్రతి బూత్ లెవల్ అధికారి (బీఎల్ఓ)లకు లక్ష్యం నిర్ణయించి ముందుకు వెళ్లేలా ఆదేశాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధి, గ్రామాల్లో కూడా హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఓటర్లు ఫారాలు నింపడంలో సహాయం అందించాలని, వివరాలు పక్కాగా నింపాలని సూచించారు. ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లి లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, ఏఈఆర్ఓ లు మహేష్, జయంత్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సమగ్రాభివృద్ధి ప్రణాళిక సిద్ధం చేయాలి

- ఆర్థిక సంఘం నిధులు, వీబీజీ రాంజీని సద్వినియోగం చేసుకోవాలి
- తాగునీటి సరఫరా, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు సిరిసిల్లలో శిక్షణ

సర్పంచులు మరియు పంచాయతీ కార్యదర్శులకు
శిక్షణ కార్యక్రమము

ప్రజానావ, సిరిసిల్ల : జిల్లాలోని ప్రతి గ్రామ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని, దానికి అనుగుణంగా ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై ఇల్లంతకుంట, గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, తంగళ్లపల్లి, వీర్నపల్లి, ముస్తాబాద్ మండలాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పద్మనాయక కల్యాణ మండపంలో శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. నాలుగు రకాల చెత్త బుట్టలు ప్రదర్శనలో పెట్టారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీ గ్రామ జనాభా, అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికను రూపొందించుకోవాలని ఆదేశించారు. పాఠశాలలో కనీస వసతుల కల్పన, గ్రామంలో మురుగునీటి కాలువలు, ఇతర మౌలిక వసతులు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. వీబీ జీ రాంజీ కింద ప్రతి వర్షం నీటి బొట్టు భూమిలోకి వెళ్లేలా ఇంకుడు గుంతలు, నీటి వనరుల సంరక్షణ, మొక్కల పెంపకం, ఇతర పనులు చేసుకోవచ్చని తెలిపారు. శ్రీ నిధి కింద స్వయం ఉపాధి పథకాలు అమలు చేసే అవకాశం ఉందని వివరించారు. సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు గ్రామంలోని ఆయా ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని ప్రతి ఇంట్లో మంగళవారం, శుక్రవారం డ్రైడే పాటించేలా చూడాలని గ్రామ స్థాయి అధికారులు సంయుక్తంగా పరిశీలించాలని నిల్వ నీటిని పారబోయాలని సూచించారు. వర్షం కురిసిన మరుసటి రోజు సైతం నీరు నిలువ ఉన్న చోట బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని ఆదేశించారు. ప్రతి ఇంటికి నాలుగు రకాల చెత్త బుట్టలు ఇవ్వాలని, దానికి అనుగుణంగా చెత్తను సేకరించాలని తెలిపారు. మంచినీటి లోనే డెంగ్యూ దోమలు పెరుగుతాయని తెలిపారు. సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధ వహించి పారిశుధ్య పనులు పక్కాగా చేయించాలని ఆదేశించారు. గ్రామంలోని ఫాగింగ్ మిషన్ తో నిత్యం అన్ని వార్డుల్లో ఫాగింగ్ చేయించాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు వివిధ గ్రాంట్లు గ్రామపంచాయతీ అభివృద్ధి, వివిధ పనులకు మంజూరు అవుతాయని వెల్లడించారు. గ్రామపంచాయతీ సైతం తమ పరిధిలోని అన్ని ఇళ్ల నుంచి ఇంటి పన్ను వసూలు చేయాలని, అన్ని వ్యాపార సముదాయాల నుంచి ట్రేడ్ లైసెన్స్ వసూలు చేయాలని స్పష్టం చేశారు. ఎల్ నినో నేపథ్యంలో వర్షపాతం తక్కువ అయ్యే అవకాశం ఉందని తెలిపారు. దీనికి అనుగుణంగా వ్యవసాయ శాఖ అధికారులు సూచన మేరకు రైతులు పంటలు సాగు చేసేలా సూచనలు చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, డీఆర్డీఓ లక్ష్మీ నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి జయశీల, మిషన్ భగీరథ ఈఈ అన్వర్, ఆయా మండలాల ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం

- జిల్లా ఎస్పీ మహేష్ బీ. గితే
- వీర్నపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

POLICE
DOWN TO THE LAST CONSTABLE

ప్రజానావ, సిరిసిల్ల : ప్రజా భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే అధికారులకు సూచించారు. ప్రజల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ, పోలీస్ స్టేషన్ల పనితీరు, నేరాల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందిస్తున్న సేవలను నిరంతరం పర్యవేక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే శుక్రవారం వీర్నపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు, పెట్రోలింగ్ నిర్వహణ, రౌడీషీటర్లు, పాత నేరస్తులపై నిఘా తదితర అంశాలను క్షుణ్ణంగా సమీక్షించి, ప్రజలకు అందిస్తున్న పోలీసు సేవలపై ప్రత్యేకంగా ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే మాట్లాడుతూ ప్రజల్లో భద్రతాభావాన్ని మరింత పెంపొందించేలా విజిబుల్ పోలీసింగ్‌ను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. ఆస్తి నేరాలు, చోరీలు,గంజాయి అక్రమ రవాణా, ఇతర అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగిస్తూ, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. గ్రామాలను తరచూ సందర్శిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా సేవలు అందించాలని , విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సిఐ వెంకటేష్, ఎస్ఐ లక్ష్మణ్, సిబ్బంది ఉన్నారు.

వేములవాడ ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ సెంటర్ తనిఖీ

పాల్గొన్న సూపరింటెండింగ్ ఇంజినీర్

ప్రజానావ, వేములవాడ: వేములవాడలోని ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ సెంటర్‌ను సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ టి. వేణుమాధవ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మరమ్మతుల ప్రక్రియ, అందుబాటులో ఉన్న నిల్వలు, పనుల పురోగతిని పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. విద్యుత్ వినియోగదారులకు,రైతులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేందుకు ఫెయిలైన డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల (డీటీఆర్ఎస్)ను నిర్దేశిత గడువులోపు తప్పనిసరిగా మార్చాలని** సంబంధిత అధికారులను ఆదేశించారు. ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు వేగవంతంగా పూర్తి చేసి, ఫీల్డ్‌కు సకాలంలో పంపిణీ చేయాలని సూచించారు. ఈ తనిఖీలో డివిజనల్ ఇంజనీర్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు, సంబంధిత ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితులకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి పరామర్శ

ప్రజానావ, వేములవాడ : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామం వద్ద నిన్న జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మహారాష్ట్ర కూలీలు అక్కడికక్కడే మృతి చెందగా, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం గాయపడిన బాధితులు సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో, బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. చికిత్స పొందుతున్న మహారాష్ట్ర కూలీలను ఆయన పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితులను పరామర్శించినవారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి సిరికొండ శ్రీనివాస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ జిల్లా దళిత మోర్చా ఉడుముల యాదగిరి . మెరుగు శ్రీనివాస్ సూరం వినయ్ వడ్నాల శేఖర్ సీనియర్ బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలల మూసివేత నిర్ణయం విరమించుకోవాలి

SOCIALISM
PEACE
PROGRESS
AISB
SFI
AIFDS
PDSU

ప్రజానావ, హనుమకొండ : రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేయాలన్న ఆలోచనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారం, ప్రైవేట్–కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణకు సమగ్ర చట్టం తీసుకురావాలని కోరుతూ శుక్రవారం విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. జిల్లాలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో తరగతులను బహిష్కరించి బంద్ చేపట్టగా, ప్రైవేట్ విద్యాసంస్థలు కూడా స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ ఎస్‌డీఎల్‌సీఈ జంక్షన్ నుంచి బైక్ ర్యాలీ నిర్వహించి, అనంతరం విద్యార్థులతో భారీ ర్యాలీ చేపట్టి మర్కజి స్కూల్ సెంటర్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు విద్యార్థి సంఘాల నాయకులను అదుపులోకి తీసుకుని హనుమకొండ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి భాష బోయిన సంతోష్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శులు బి. నరసింహారావు, మర్రి మహేష్, ఏఐఎఫ్‌డీఎస్ నాయకురాలు మాస్ సావిత్రి, ఏఐఎస్‌బీ జిల్లా కార్యదర్శి రోహిత్, ఏఐడీఎస్ఓ నాయకుడు వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. మూడేళ్లుగా రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న రూ.9 వేల కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించి ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర పోస్టులను భర్తీ చేయాలని కోరారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హామీలను అమలు చేయకపోతే భవిష్యత్తులో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పలు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అతివేగమే ముగ్గురి ప్రాణాలు తీసింది

- ఆర్టీసీ బస్సు డ్రైవర్ అరెస్ట్

ప్రజానావ, రాజన్న సిరిసిల్ల: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం అనుపురం గ్రామ శివారులో ఇటీవల జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడిన ఘటనలో ఆర్టీసీ బస్సు డ్రైవర్‌ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మహారాష్ట్ర రాష్ట్రంలోని చంద్రపూర్ జిల్లాకు చెందిన వ్యవసాయ వలస కూలీలను కొదురుపాక గ్రామానికి చెందిన గంగాధర్ అనిల్ తన టాటా ఆటో ట్రాలీ (నంబర్: AP 01 X 9735)లో వరి నాటు పనుల కోసం తంగళ్లపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి తీసుకెళ్లాడు. పనులు ముగిసిన అనంతరం కూలీలను తిరిగి కొదురుపాకకు తీసుకువస్తుండగా, అనుపురం గ్రామ శివారులో వెనుక నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సు (నంబర్: TS23 T4700)ను డ్రైవర్ మాలోత్ నరాన్ అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ ఆటో ట్రాలీని బలంగా ఢీకొట్టాడు. ఢీకొన్న తీవ్రతకు ఆటో ట్రాలీ బోల్తాపడగా, చంద్రపూర్ జిల్లాకు చెందిన అతుల్ వాసుదేవ్ సోనులే (35) తలకు తీవ్ర గాయాలు కావడంతో ఘటనాస్థలంలోనే మృతి చెందాడు. ప్రమాదంలో గాయపడిన రంజు (48), అర్చన (37) అనే ఇద్దరు మహిళలు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. ప్రమాదంలో గాయపడిన మిగిలిన కూలీలు, ఆటో డ్రైవర్ గంగాధర్ అనిల్‌లను 108 అంబులెన్సుల ద్వారా సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి, వేములవాడ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, ప్రమాదానికి కారణమైన ఆర్టీసీ బస్సు డ్రైవర్ మాలోత్ నరాన్‌ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్ విధించింది. వాహనదారులు వేగ నియంత్రణ పాటిస్తూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా అనుసరించాలని, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల అమాయకుల ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని పోలీసులు హెచ్చరించారు.

ఆపరేషన్ ముస్కాన్ విజయవంతానికి

సమన్వయంతో పని చేయాలి

- గడిచిన 10 రోజుల్లో రెస్క్యూలో జిల్లాలో 37 మంది పిల్లల గుర్తింపు
- 18 సంవత్సరాలలోపు పిల్లలను పనిలో పెట్టుకున్న వారిపై 13 కేసులు నమోదు

ప్రజానావ, సిరిసిల్ల : ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం కోసం పోలీసు శాఖతో పాటు సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖలు పరస్పర సమన్వయంతో పకడ్బందీగా పనిచేయాలని, ప్రతి తనిఖీని ప్రణాళికాబద్ధంగా నిర్వహించి బాలల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా అదనపు ఎస్పి డి. చంద్రయ్య ఆదేశించారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అపరేషన్ ముస్కాన్ టీమ్ లో ఉన్న అన్ని శాఖల అధికారులతో అదనపు ఎస్పీ చంద్రయ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ... ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా జిల్లాలోని పరిశ్రమలు, హోటళ్లు, వ్యాపార సముదాయాలు, గోదాములు, మెకానిక్ షాపులు, ఇటుక బట్టీలు తదితర ప్రాంతాల్లో వ్యూహాత్మకంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, బాల కార్మికులు లేదా తప్పిపోయిన బాలలను గుర్తించి, వారికి తగిన రక్షణ కల్పించి వారి తల్లిదండ్రులు లేదా సంరక్షకుల వద్దకు చేర్చే చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ సంవత్సరం జులై 1 నుండి 31 వరకు పోలీస్ శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్మెంటు అధికారులతో జిల్లాలో టీమ్ లుగా ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించి జిల్లా వ్యాప్తంగా గడిచిన 10 రోజులలో 37 మంది పిల్లలని గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడం జరిగిందన్నారు. అలాగే 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుని వారితో పని చేయిస్తున్న వారిపై 13 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమాదికారి లక్ష్మీ రాజం, ఎస్ఐ లు ప్రేమానందం, లాక్పతి, వివిధ శాఖ ల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

ప్రజానావ, ఆదిలాబాద్ : తెలంగాణలో అత్యంత నిర్లక్ష్యానికి గురవుతున్న వర్గం కౌలు రైతులేనని, వారికి వెంటనే గుర్తింపు కార్డులు జారీ చేయాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలోని 22 జిల్లాల్లో కౌలు రైతులపై నిర్వహించిన సర్వే నివేదికను కౌలు రైతుల గుర్తింపు సాధన కమిటీ ఆధ్వర్యంలో సమర్పించినట్లు తెలిపారు. కౌలు రైతులు సాగు చేసిన పంటలను మార్కెట్‌లో తమ పేరుతో విక్రయించేందుకు అవకాశం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. 2011 భూ లైసెన్సుదారులు మరియు వాస్తవ సాగుదారుల చట్టాన్ని అమలు చేసి, కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు జారీ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కౌలు రైతుల గుర్తింపు సాధన కమిటీ సభ్యులు రమాకాంత్, రాకేష్, షారుక్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాది అతలాకుతలం

- విధ్వంసం సృష్టిస్తున్న వానలు
- వరుసగా విరిగిపడుతున్న కొండచరియలు
- హిమాచల్, ఉత్తరాఖండ్‌లో జాతీయ రహదారుల మూసివేత
- మిజోరం, త్రిపురలో తగ్గని వరదలు
- సురక్షిత ప్రాంతాలకు వేలాది మంది తరలింపు
- వర్ష బీభత్సానికి దేశవ్యాప్తంగా మరో ఐదుగురు మృతి

న్యూఢిల్లీ: నైరుతి రుతుపవనాలు దేశవ్యాప్తంగా ఉద్ధృతంగా కొనసాగుతుండటంతో ఉత్తరాది, ఈశాన్య రాష్ట్రాలు వరుస ప్రకృతి విపత్తులతో అతలాకుతలమవుతున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ నుంచి అతి భారీ వర్షాలకు హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో కొండచరియలు వరుసగా విరిగిపడుతున్నాయి. దీంతో కీలక జాతీయ రహదారులు మూతపడి రాకపోకలు స్తంభించాయి. మరోవైపు మిజోరం, త్రిపురలో వరదలు ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో వేలాది మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సి వచ్చింది. వర్షాలకు సంబంధించిన వేర్వేరు ఘటనల్లో శుక్రవారం మరో ఐదుగురు ప్రాణాలు కోల్పోగా, పలు రాష్ట్రాల్లో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. హిమాచల్‌ప్రదేశ్‌లో భారీ వర్షాలు సాధారణ జీవనాన్ని పూర్తిగా అస్తవ్యస్తం చేశాయి. పలు జిల్లాల్లో రహదారులు దెబ్బతినగా, వంతెనలు ప్రమాదకర స్థితికి చేరుకున్నాయి. చెట్లు నేలకొరగడంతో విద్యుత్, రవాణా సేవలకు అంతరాయం ఏర్పడింది. అనేక ప్రాంతాల్లో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. కులు జిల్లాలో కొండచరియల నుంచి జారిపడిన భారీ బండరాయి తగిలి 70 ఏళ్ల వృద్ధుడు మృతిచెందగా, సోలన్ జిల్లా ఆర్కీ ప్రాంతంలో మరో ఘటనలో ఇద్దరు గాయపడ్డారు. షిమ్లా పరిసరాల్లో 27 లింక్ రోడ్లు మూతపడగా, కల్కా–షిమ్లా జాతీయ రహదారిపై పలుచోట్ల రాక్‌ఫాల్స్ సంభవించాయి. కిన్నౌర్ జిల్లాలో సంగ్లా వంతెనకు కూడా ముప్పు పొంచి ఉందని అధికారులు హెచ్చరించారు.

118 రహదారులు బంద్

ఉత్తరాఖండ్‌లో గత 24 గంటలుగా కురుస్తున్న వర్షాలకు 118 రహదారులు మూతపడ్డాయి. యమునోత్రి జాతీయ రహదారిపై ఉత్తర్‌కాశీ జిల్లా స్యానాచట్టి సమీపంలో సుమారు 100 మీటర్ల మేర రహదారి కొట్టుకుపోయింది. గంగోత్రి జాతీయ రహదారిపై కూడా పలుచోట్ల బండరాళ్లు పడుతుండటంతో రాకపోకలకు తరచూ అంతరాయం ఏర్పడుతోంది. వర్షాలకు సంబంధించిన ఘటనలో ఒక బాలుడు మృతిచెందగా, పలువురు గాయపడ్డారు. గంగా, యమునా నదులతో పాటు ఉపనదులన్నీ ఉప్పొంగుతుండటంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. జమ్మూకశ్మీర్‌లోని పూంచ్ జిల్లా మెంధర్ ఉపవిభాగంలో ఆకస్మిక వరదలు బీభత్సం సృష్టించాయి. పలు ఇళ్లు దెబ్బతినగా, వరదల్లో చిక్కుకున్న కనీసం 25 మందిని పోలీసులు సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. మిజోరంలోని లుంగ్లై జిల్లాలో ఖావ్త్‌లాంగ్‌త్తుయ్‌పుయి నది ప్రమాదకర స్థాయిలో ప్రవహించడంతో 80కిపైగా కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. రాష్ట్రవ్యాప్తంగా 29కిపైగా ప్రాంతాల్లో కొండచరియలు, రాక్‌ఫాల్స్ నమోదయ్యాయి. భారీ కొండచరియల కారణంగా జాతీయ రహదారి–54 పూర్తిగా మూతపడటంతో పర్యాటకులు నాలుగు రోజులుగా చిక్కుకుపోయారు. ఐజ్వాల్–థెన్జావల్–లుంగ్లై రహదారిపై కూడా రాకపోకలు నిలిచిపోయాయి. త్రిపురలో వరదల ప్రభావం మరింత తీవ్రమైంది. నాలుగు వేలకుపైగా ఇళ్లు దెబ్బతినగా, సుమారు 11 వేల మందిని సహాయక శిబిరాలకు తరలించారు. ఇప్పటివరకు ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు వెల్లడించారు.

యూపీలో విషాదం

ఉత్తరప్రదేశ్‌లో భారీ వర్షాలకు సంబంధించిన ఘటనల్లో ముగ్గురు మృతిచెందారు. నోయిడాలో వర్షపు నీటితో నిండిన కాలువలో పడి ఓ యువకుడు మృతిచెందగా, ముజఫర్‌నగర్‌లో మట్టి ఇల్లు కూలి ఓ వృద్ధ మహిళ ప్రాణాలు కోల్పోయింది. బలరాంపూర్‌లో వరి పొలంలో పనిచేస్తున్న రైతు పిడుగుపాటుకు బలయ్యాడు. రాష్ట్రంలో శనివారం వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇక ఢిల్లీ, రాజస్థాన్‌లో మాత్రం భారీ వర్షాలకు తాత్కాలిక విరామం లభించింది. జులై 15 వరకు ఢిల్లీలో వర్షాల తీవ్రత తగ్గే అవకాశముందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. రాజస్థాన్‌లోనూ వచ్చే వారం రోజుల పాటు చాలా ప్రాంతాల్లో పొడి వాతావరణం కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. పశ్చిమ బెంగాల్‌లోని కూచ్‌బెహార్‌లో అత్యధికంగా 143 మి.మీ. వర్షపాతం నమోదైంది. కోల్‌కతాలో రహదారులు జలమయమవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అరుణాచల్‌ప్రదేశ్‌లో వరదలు, కొండచరియల కారణంగా మృతుల సంఖ్య ఏడుకు చేరింది. అస్సాంలోనూ రానున్న రోజుల్లో విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశముందని అధికారులు హెచ్చరిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

విస్తృతంగా వర్షాలు

ఐఎండీ అంచనా ప్రకారం ఈ నెల 16 వరకు అరుణాచల్‌ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర రాష్ట్రాల్లో విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. మరోవైపు మధ్య భారతదేశం, దక్షిణ ద్వీపకల్ప ప్రాంతాల్లో వచ్చే ఆరు నుంచి ఏడు రోజుల పాటు వర్షపాతం తగ్గే అవకాశముందని తెలిపింది. కేరళలోని వయనాడ్ వద్ద కొండ చరియలు విరిగిపడిన ప్రాంతంలో మరో మృతదేహం వెలికితీయడంతో ఆ ఘటనలో మరణించిన వారి సంఖ్య ఏడుకు చేరింది.

ముంబై - పుణె రైల్వే మార్గాల్లో రైళ్ల రద్దు

ముంబై–పుణె రైల్వే మార్గంలోని భోర్‌ఘాట్‌లో భారీ కొండచరియలు విరిగిపడటంతో రైలు సేవలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ట్రాక్‌ల పునరుద్ధరణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో జులై 17 వరకు 30 దూరప్రాంత, ఇంటర్‌సిటీ రైళ్లను రద్దు చేస్తున్నట్లు సెంట్రల్ రైల్వే ప్రకటించింది. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మహారాష్ట్ర రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఎంఎస్ఆర్‌టీసీ) శనివారం నుంచి రోజుకు 200 అదనపు బస్సులను ముంబై–పుణె మార్గంలో నడపనున్నట్లు వెల్లడించింది. జులై 6న కురిసిన కుండపోత వర్షాలకు కర్జత్, లోనావాలా మధ్య ఠాకూర్‌వాడి, మంకీహిల్ ప్రాంతాల్లో పలుచోట్ల కొండచరియలు విరిగిపడటంతో మూడు రైల్వే ట్రాక్‌లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. క్లిష్ట భౌగోళిక పరిస్థితుల కారణంగా మరమ్మతు పనులు నెమ్మదిగా సాగుతున్నాయని అధికారులు తెలిపారు. రద్దైన రైళ్లలో డెక్కన్ క్వీన్, డెక్కన్ ఎక్స్‌ప్రెస్, ముంబై–పుణె ఇంటర్‌సిటీ, సీఎస్ఎంటీ–హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌తో పాటు మొత్తం 14 రోజువారీ రైళ్లు, 8 ప్రత్యేక రైళ్లు, మరికొన్ని నిర్దిష్ట తేదీల్లో నడిచే సర్వీసులు ఉన్నాయి.

అవసరమైతే మరిన్ని బస్సులు

రైళ్ల రద్దుతో ఏర్పడిన పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం నడుస్తున్న 312 ఈ–శివనేరి సర్వీసులకు అదనంగా రోజుకు 200 బస్సులు నడపనున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ప్రతాప్ సర్నాయక్ తెలిపారు. అవసరమైతే మరిన్ని బస్సులు కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. భోర్‌ఘాట్‌లోని మూడు ట్రాక్‌లలో ఒకదాన్ని ఇప్పటికే పునరుద్ధరించగా, మిగిలిన రెండు ట్రాక్‌ల మరమ్మతు పనులు కొనసాగుతున్నాయి. రైళ్ల తాజా వివరాల కోసం రైల్వే హెల్ప్‌లైన్ లేదా ఎన్‌టీఈఎస్ యాప్‌ను వినియోగించాలని అధికారులు ప్రయాణికులకు సూచించారు.

ఆరు నెలల్లోనే 42 మృత్యువాత

- మధ్యప్రదేశ్‌లో పెరుగుతున్న పులుల మరణాలు
- బాంధవ్‌గఢ్ టైగర్ రిజర్వ్‌లో మరో పులి కళేబరం వెలుగులోకి

భోపాల్: మధ్యప్రదేశ్‌లో పులుల మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఉమారియా జిల్లాలోని బాంధవ్‌గఢ్ టైగర్ రిజర్వ్ (బీటీఆర్) కోర్ ఏరియాలో మరో పులి కళేబరం లభ్యమవడంతో ఈ ఏడాది రాష్ట్రంలో మృతి చెందిన పులుల సంఖ్య 42కు చేరింది. తాలా రేంజ్‌లోని మజ్‌ఖేతా బీట్‌లో వర్షాకాల గస్తీ సందర్భంగా గురువారం పులి కళేబరాన్ని అటవీ సిబ్బంది గుర్తించారు. వెంటనే ఫీల్డ్ డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్, వన్యప్రాణి వైద్య నిపుణులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. డాగ్ స్క్వాడ్, మెటల్ డిటెక్టర్ సహాయంతో పరిసర ప్రాంతాలను తనిఖీ చేశారు. సుమారు ఆరేళ్ల వయస్సున్న ఈ పులి నెల రోజుల కిందటే కోర్ ఏరియాలో మృతి చెందినట్లు ప్రాథమికంగా భావిస్తున్నట్లు బాంధవ్‌గఢ్ ఫీల్డ్ డైరెక్టర్ అనుపమ్ సహాయ్ తెలిపారు. మృతికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

హైకోర్టు ఆదేశాల రోజే ఘటన

పులుల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని మధ్యప్రదేశ్ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన రోజే ఈ ఘటన వెలుగులోకి రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. వన్యప్రాణి కార్యకర్తలు పులుల వరుస మరణాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతేడాది రాష్ట్రంలో 55 పులుల మరణాలు నమోదుకాగా, ఈ ఏడాది ఆరు నెలల్లోనే 42 పులులు మృతి చెందడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోందని పేర్కొన్నారు. 2022 పులుల లెక్కల ప్రకారం దేశంలో అత్యధికంగా 785 పులులు మధ్యప్రదేశ్‌లోనే ఉన్నాయి.

ఉద్ధవ్‌తో ఖడ్సే భేటీ

- మాతోశ్రీలో మర్యాదపూర్వక సమావేశం
- హాజరైన శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్
- మహారాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ
- భేటీ ఉద్దేశంపై ఇరు వర్గాల మౌనం.. కొత్త ఊహాగానాలకు తెర

ముంబై: మహారాష్ట్ర రాజకీయాల్లో మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (శరద్ పవార్ వర్గం) సీనియర్ నేత, శాసన మండలి సభ్యుడు ఏక్‌నాథ్ ఖడ్సే శుక్రవారం శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ ఠాక్రే) అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రేను ఆయన అధికారిక నివాసం మాతోశ్రీలో కలిశారు. మర్యాదపూర్వకంగా జరిగిన ఈ భేటీ రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది. సమావేశం ఉద్దేశంపై ఇరు పార్టీలూ మౌనం పాటించడంతో ఖడ్సే రాజకీయ భవిష్యత్తుపై మరోసారి ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఈ సమావేశంలో శివసేన (యూబీటీ) రాజ్యసభ సభ్యుడు సంజయ్ రౌత్ కూడా పాల్గొన్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడిందని విశ్లేషకులు భావిస్తున్నారు. బీజేపీలో సుదీర్ఘకాలం కీలక నాయకుడిగా పనిచేసిన ఏక్‌నాథ్ ఖడ్సే ప్రస్తుతం శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ (ఎస్పీ) తరఫున ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు. ఇటీవల బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డే ఖడ్సే నివాసానికి వెళ్లి కలవడంతో ఆయన తిరిగి బీజేపీలో చేరనున్నారనే ప్రచారం జోరుగా సాగింది. ఇదే తరహాలో లోక్‌సభ ఎన్నికల ప్రచార సమయంలోనూ ఖడ్సే ఢిల్లీలో బీజేపీ అగ్రనేతలను కలిసిన ఫొటోలు వెలుగులోకి రావడంతో ఆయన కమలం గూటికి చేరడం ఖాయమనే వార్తలు వినిపించాయి. అయితే ఆ ప్రచారం చివరకు కార్యరూపం దాల్చలేదు. తాజాగా ఉద్ధవ్ ఠాక్రేతో జరిగిన భేటీతో మరోసారి రాజకీయ సమీకరణాలపై చర్చ మొదలైంది. అయితే ఈ సమావేశం ఎందుకు జరిగిందనే విషయంపై ఏక్‌నాథ్ ఖడ్సే గానీ, శివసేన (యూబీటీ) నాయకత్వం గానీ ఎలాంటి అధికారిక వివరణ ఇవ్వలేదు. దీంతో ఈ భేటీ వెనుక రాజకీయ ప్రాధాన్యం ఏమిటన్న అంశంపై మహారాష్ట్ర రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ కొనసాగుతోంది.

నా దీక్షను అడ్డుకుంటే హక్కుల ఉల్లంఘనే

- విద్యావేత్త, పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్
- 13వ రోజుకు చేరిన నిరవధిక ఉపవాసం
- పరీక్షల అక్రమాలపై బాధ్యత వహిస్తూ విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్
- స్పందించకపోతే ఈ నెల 20న పార్లమెంట్ మార్చ్ నిర్వహిస్తామని హెచ్చరిక

న్యూఢిల్లీ: పరీక్షల నిర్వహణలో జరిగినట్లు ఆరోపిస్తున్న అక్రమాలపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కొనసాగుతున్న నిరసనకు సంఘీభావంగా నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న విద్యావేత్త, పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ తన దీక్షను బలవంతంగా విరమింపజేయాలన్నా, నిరసన స్థలం నుంచి తొలగించాలన్నా అది రాజ్యాంగ హక్కుల ఉల్లంఘనే అవుతుందని హెచ్చరించారు. ఆయన నిరాహార దీక్ష శుక్రవారంతో 13వ రోజుకు, సంబంధిత ఉద్యమం 21వ రోజుకు చేరింది. తన ఆరోగ్య పరిస్థితిపై వాంగ్‌చుక్ మాట్లాడుతూ.. తొలి రోజుల్లో ఇబ్బందిగా అనిపించినా ప్రస్తుతం శరీరం ఉపవాసానికి అలవాటు పడిందన్నారు. కొంత అలసట మినహా ఆరోగ్యం నిలకడగానే ఉందని, కొవ్వుతో పాటు కండరాల బరువు తగ్గినా ఇంకా ఉత్సాహంగానే ఉన్నానని తెలిపారు.

శాంతియుత నిరసన మా హక్కు

తాను స్వచ్ఛందంగానే నిరసనలో పాల్గొంటున్నానని, తన ప్రాణాలకు ఎలాంటి ముప్పు లేదని వాంగ్‌చుక్ స్పష్టం చేశారు. ఇక్కడి నుంచి బలవంతంగా తరలిస్తే అది రాజ్యాంగంలోని ఆర్టికల్–19 కల్పించిన శాంతియుత నిరసన హక్కును ఉల్లంఘించినట్లేనని అన్నారు. విద్యార్థులకు న్యాయం, లద్దాఖ్ సమస్యల పరిష్కారం కోసం ఈ దీక్ష కొనసాగిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థుల ఆత్మహత్యలు పునరావృతం కాకుండా చూడాలంటే ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వాంగ్‌చుక్ కోరారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందే కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామాను ఆమోదిస్తే యువతలో ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతుందని వ్యాఖ్యానించారు. ఉద్యమ నిర్వాహకులు మాట్లాడుతూ, వాంగ్‌చుక్ ఇప్పటికే సుమారు 7.5 కిలోల బరువు తగ్గారని, రక్తంలో చక్కెర స్థాయిలు కూడా తక్కువగా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే జులై 20న పార్లమెంట్‌కు శాంతియుత ర్యాలీ నిర్వహిస్తామని ప్రకటించారు.

ఇథనాల్‌తో రూ.1.90 లక్షల కోట్ల విదేశీ మారకద్రవ్యం ఆదా

- ముడి చమురు దిగుమతులు తగ్గడంతో భారీ ఆదా సాధించామన్న కేంద్రం
- రైతుల ఆదాయం పెంపుతో పాటు చక్కెర పరిశ్రమకు కొత్త ఊపిరి
- ఈ–20 ఇంధనం పూర్తిగా సురక్షితమేనని స్పష్టీకరణ

న్యూఢిల్లీ: ఇథనాల్ మిశ్రమ పెట్రోల్ (ఈబీపీ) కార్యక్రమంపై వ్యక్తమవుతున్న సందేహాల మధ్య కేంద్ర ప్రభుత్వం ఈ విధానాన్ని సమర్థించింది. 2014–15 నుంచి ఇప్పటివరకు ఇథనాల్ వినియోగం వల్ల 310 లక్షల టన్నులకుపైగా ముడి చమురు దిగుమతులు తగ్గి, దేశానికి రూ.1.90 లక్షల కోట్లకుపైగా విదేశీ మారకద్రవ్యం ఆదా అయిందని వెల్లడించింది. ధాన్య ఇథనాల్ తయారీదారుల సంఘం (జీఈఎంఏ) సదస్సులో కేంద్ర ఆహారశాఖ సంయుక్త కార్యదర్శి అశ్వనీ శ్రీవాస్తవ మాట్లాడుతూ, ఇథనాల్ కార్యక్రమంతో చెరకు రైతులకు బకాయిల చెల్లింపులు వేగవంతమయ్యాయని, అదనపు చక్కెరను ఇథనాల్ తయారీకి వినియోగించడం వల్ల పరిశ్రమ ఆర్థికంగా బలోపేతమైందన్నారు. మొక్కజొన్న కూడా ప్రధాన ముడిసరుకుగా మారడంతో ఆ పంట రైతులకు మెరుగైన గిట్టుబాటు ధర లభిస్తున్నట్లు తెలిపారు. దేశీయ ఇథనాల్ ఉత్పత్తి సామర్థ్యం 2013–14లో 21 కోట్ల లీటర్ల నుంచి ప్రస్తుతం 2,000 కోట్ల లీటర్లకు చేరిందని వెల్లడించింది.

వాహనాల ఇంజిన్లకు ఎలాంటి నష్టం లేదు

జీఈఎంఏ అధ్యక్షుడు సి.కె. జైన్ మాట్లాడుతూ, ఈ–20 ఇంధనాన్ని నాలుగేళ్లపాటు విస్తృత పరీక్షలు నిర్వహించిన తర్వాతే అమల్లోకి తీసుకొచ్చామని తెలిపారు. వాహనాల ఇంజిన్‌లకు ఎలాంటి నష్టం జరగదని పరిశోధనలు నిర్ధారించాయని, ఇథనాల్‌పై చర్చలు అపోహల కంటే వాస్తవాల ఆధారంగానే సాగాలని సూచించారు.

CM C.JOSEPH VIJAY
அவர்களே வருக !
TVK

కరూర్ బాధిత కుటుంబాలకు ఉద్యోగాలు

- నియామక పత్రాలు అందజేసిన సీఎం విజయ్
- మృతుడి కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం

చెన్నై: కరూర్‌లో గత ఏడాది జరిగిన తొక్కిసలాట ఘటనలో మృతిచెందిన వారి కుటుంబాలకు తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ శుక్రవారం కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. మొత్తం 31 బాధిత కుటుంబాల సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించగా, ఎరోడ్‌కు చెందిన కందస్వామి కుమారుడు మృతి చెందిన నేపథ్యంలో ఆయన భార్య కె. శాంతికి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా కరూర్‌ను సందర్శించిన విజయ్, తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన 41 మంది కుటుంబ సభ్యులను పరామర్శించారు. లబ్ధిదారులకు జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ అసిస్టెంట్, నైట్‌వాచ్‌మన్ తదితర పోస్టుల్లో పాఠశాల విద్య, రెవెన్యూ, గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి, పోలీసు, రిజిస్ట్రేషన్ శాఖలు, కరూర్ కలెక్టరేట్‌లో నియామకాలు కల్పించారు. 41 మంది బాధిత కుటుంబాలకు కారుణ్య నియామకాలు ఇవ్వడానికి మద్రాస్ హైకోర్టు మదురై ధర్మాసనం అనుమతి ఇచ్చిన నేపథ్యంలో ఈ నియామకాలు చేపట్టారు. అయితే ఇవి తాత్కాలిక ప్రాతిపదికన ఉండాలని కోర్టు స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో మంత్రులు, కాంగ్రెస్ ఎంపీ జ్యోతి మణి, ప్రధాన కార్యదర్శి ఎం. సాయికుమార్, కరూర్ జిల్లా కలెక్టర్ సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

విజయ్‌పై డీఎంకే ఎదురుదాడి

చెన్నై: కరూర్ తొక్కిసలాట ఘటనపై తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ చేసిన వ్యాఖ్యలకు అధికార డీఎంకే తీవ్ర స్థాయిలో ప్రతిస్పందించింది. ప్రజలను తప్పుదోవ పట్టించేలా తప్పుడు ప్రచారం చేస్తున్నారని, తన పరిపాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే అతిగా నటిస్తున్నారని డీఎంకే సీనియర్ నేతలు ఆరోపించారు. కరూర్ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన 41 మంది జ్ఞాపకార్థం స్మారకాన్ని నిర్మిస్తామని విజయ్ ప్రకటించడాన్ని కూడా వారు తప్పుబట్టారు. మాజీ మంత్రి ఎస్.ఎస్. శివశంకర్ మాట్లాడుతూ, కరూర్ ఘటన జరిగిన రోజు విజయ్ సమయానికి సభా ప్రాంగణానికి చేరుకుని ఉంటే 41 మంది ప్రాణాలు కాపాడే అవకాశం ఉండేదన్నారు. ఆ సమయంలో మీడియా ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా వెళ్లిపోయిన విజయ్, ఇప్పుడు 285 రోజుల తర్వాత అక్కడికి వెళ్లి ప్రజల పట్ల అపారమైన బాధ ఉందని చెప్పడం ప్రజలు నమ్మరని విమర్శించారు.

సీఎంగా వ్యవహరించాలి

ప్రతిపక్ష నేత మనస్తత్వాన్ని వీడి ముఖ్యమంత్రిగా వ్యవహరించాలని విజయ్‌కు శివశంకర్ సూచించారు. ఎన్నికల్లో ఓటు వేసిన, వేయని ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి బాధ్యత వహించాల్సి ఉంటుందని, సినిమా డైలాగులతో కాకుండా ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని అన్నారు. మాజీ డీఎంకే నేతలపై విజయ్ చేసిన అవినీతి ఆరోపణలను శివశంకర్ ఖండించారు. గత ప్రభుత్వాల్లో ఆరోపణలు ఎదుర్కొన్న నేతలనే తన పార్టీలో చేర్చుకున్న విజయ్‌కు అవినీతిపై మాట్లాడే నైతిక హక్కు లేదని వ్యాఖ్యానించారు. మరో సీనియర్ నేత టీ.కే.ఎస్. ఇళంగోవన్ కూడా విజయ్‌పై తీవ్ర విమర్శలు చేశారు. కరూర్‌లో తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను అమాయకులుగా భావిస్తున్నారని ఆరోపించారు. తొక్కిసలాటలో బాధిత కుటుంబాలకు 32 నియామక పత్రాలు ఇవ్వడం రానున్న ఉపఎన్నికను దృష్టిలో పెట్టుకున్న రాజకీయ చర్యేనని అన్నారు. డీఎంకే, అన్నాడీఎంకే మధ్య రహస్య పొత్తు ఉందన్న విజయ్ వ్యాఖ్యలను ఇళంగోవన్ తోసిపుచ్చారు. 1972 నుంచి రెండు పార్టీలు రాజకీయ ప్రత్యర్థులు గానే కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. కాగా, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా కరూర్‌ను సందర్శించిన విజయ్, తొక్కిసలాట ఘటనను రాజకీయ లబ్ధి కోసం డీఎంకే ఉపయోగించుకుందని ఆరోపించారు. తనను కరూర్‌కు రాకుండా అడ్డుకున్నారని కూడా విమర్శించారు. దీంతో ఈ అంశంపై అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ వాగ్వాదం మరింత ముదిరింది.

మెరినో మ్యాజిక్!

- సెమీస్‌లో స్పెయిన్.. బెల్జియంపై 2–1తో విజయం
- వరుసగా రెండో మ్యాచ్‌లోనూ చివరి క్షణాల్లో గెలుపు గోల్ చేసిన మికెల్

ఇంగిల్‌వుడ్: మ్యాచ్ ముగింపు దశలో మరోసారి మికెల్ మెరినో మ్యాజిక్ చేయడంతో స్పెయిన్ ఫిఫా ప్రపంచకప్ సెమీఫైనల్‌లోకి అడుగుపెట్టింది. శుక్రవారం జరిగిన ఉత్కంఠభరిత క్వార్టర్‌ఫైనల్లో బెల్జియంపై 2–1తో విజయం సాధించిన స్పెయిన్.. చివరి నిమిషంలో నమోదైన గోల్‌తో మరోసారి గెలుపు ముద్ర వేసింది. 88వ నిమిషంలో ప్రత్యామ్నాయ ఆటగాడిగా బరిలోకి దిగిన మెరినో రీబౌండ్‌ను గోల్‌గా మలిచి జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. దీంతో సెమీఫైనల్లో టోర్నీ ఫేవరెట్ ఫ్రాన్స్‌తో స్పెయిన్ తలపడనుంది. మ్యాచ్‌లో 30వ నిమిషంలో ఫాబియన్ రూయిజ్ స్పెయిన్‌కు ఆధిక్యం అందించగా, 41వ నిమిషంలో చార్లెస్ డి కెటెలారే బెల్జియం తరఫున సమీకరణ గోల్ నమోదు చేశాడు. అనంతరం ఇరు జట్లు విజయ గోల్ కోసం తీవ్రంగా పోరాడినా ఫలితం రాలేదు. చివర్లో 86వ నిమిషంలో మైదానంలోకి వచ్చిన మెరినో.. రెండో టచ్‌తోనే బంతిని నెట్‌లోకి పంపి స్పెయిన్‌కు విజయాన్ని ఖాయం చేశాడు. ప్రీక్వార్టర్‌లో పోర్చుగల్‌పై కూడా చివరి క్షణాల్లో గెలుపు గోల్ చేసిన మెరినో.. వరుసగా రెండో మ్యాచ్‌లోనూ జట్టుకు రక్షకుడిగా నిలిచాడు. మరోవైపు బెల్జియానికి స్టార్ గోల్‌కీపర్ థిబో కోర్టోయిస్ గాయపడటం భారీ ఎదురుదెబ్బగా మారింది. 71వ నిమిషంలో అతడు మైదానం వీడగా, చివరి నిమిషాల్లో రొమేలు లుకాకు నేతృత్వంలో బెల్జియం సమీకరణ గోల్ కోసం తీవ్రంగా ప్రయత్నించినా స్పెయిన్ రక్షణను ఛేదించలేకపోయింది. ఈ విజయంతో స్పెయిన్ వరుసగా 37 మ్యాచ్‌ల ఓటమి ఎరుగని జట్టుగా తన పరంపరను కొనసాగించగా, బెల్జియం 18 మ్యాచ్‌ల విజయవంతమైన ప్రయాణానికి తెరపడింది.

సిన్నర్ సూపర్ షో!

- జొకోవిచ్‌ను మట్టికరిపించిన డిఫెండింగ్ ఛాంపియన్
- వరుస సెట్లలో ఆధిపత్యం కనబరిచి వింబుల్డన్ ఫైనల్‌కు దూసుకెళ్లిన ఇటలీ స్టార్

లండన్: వింబుల్డన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ జానిక్ సిన్నర్ తన అద్భుత ఫామ్‌ను మరోసారి

చాటుకున్నాడు. పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లో టెన్నిస్ దిగ్గజం, ఏడుసార్ల వింబుల్డన్ విజేత నొవాక్ జొకోవిచ్‌ను 6–4, 6–4, 6–4తో వరుస సెట్లలో చిత్తు చేసి ఫైనల్‌కు దూసుకెళ్లాడు. ఒక గంటా 50 నిమిషాల పాటు సాగిన పోరులో ప్రపంచ నంబర్–1 సిన్నర్ అన్ని విభాగాల్లోనూ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించి జొకోవిచ్‌కు ఏమాత్రం అవకాశమివ్వలేదు. ఆదివారం జరిగే టైటిల్ సమరంలో రెండో సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్‌తో అమీతుమీ తేల్చుకోనున్నాడు. ఆరంభం నుంచే దూకుడైన సర్వీస్‌లు, కచ్చితమైన గ్రౌండ్ స్ట్రోక్‌లతో ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచిన సిన్నర్ తొలి రెండు సెట్లను ఒకే స్కోరుతో కైవసం చేసుకున్నాడు. మూడో సెట్‌లో ఎదురైన ఏకైక బ్రేక్‌పాయింట్‌ను ఏస్‌తో కాపాడుకుని విజయాన్ని ఖాయం చేశాడు. ఈ ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్ సెమీస్‌లో జొకోవిచ్ చేతిలో ఎదురైన పరాజయానికి ఈ విజయంతో ప్రతీకారం తీర్చుకున్నాడు. మరో సెమీఫైనల్లో రెండో సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్ 7–6 (7–0), 6–2, 6–4తో బ్రిటన్ వైల్డ్‌కార్డ్

ఆర్థర్ ఫెరీపై అలవోక విజయం సాధించి తొలిసారి వింబుల్డన్ ఫైనల్‌కు అర్హత సాధించాడు. ఇటీవల ఫ్రెంచ్ ఓపెన్‌లో తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను అందుకున్న జర్మన్ స్టార్, ఇప్పుడు వరుసగా రెండో మెజర్‌ను సొంతం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు.

టీ20 వైఫల్యంపై బీసీసీఐ సమీక్ష

- ఇంగ్లండ్ వన్డే సిరీస్ ముగిసిన తర్వాత కీలక సమావేశం
- తొందరపాటు నిర్ణయాలు ఉండవు : దేవజిత్ సైకియా

ముంబై: ఇంగ్లండ్ పర్యటనలో భారత జట్టు టీ20 సిరీస్‌ల్లో వరుసగా ఎదుర్కొన్న వైఫల్యాలపై వన్డే సిరీస్ ముగిసిన అనంతరం బీసీసీఐ సమీక్ష సమావేశం నిర్వహించనుంది. జూలై 19తో వన్డే సిరీస్ ముగిసిన తర్వాత జట్టు స్వదేశానికి చేరుకోగానే ఈ సమావేశం జరుగుతుందని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు. అయితే జట్టు ప్రదర్శనపై ఆతురతతో ఎలాంటి నిర్ణయాలు తీసుకోబోమని స్పష్టం చేశారు.

జట్టు ప్రదర్శనపైనే..

ఐర్లాండ్‌తో 0–2, ఇంగ్లండ్‌తో 0–3తో వెనుకబడిన భారత జట్టు ప్రదర్శన ఆశించిన స్థాయిలో లేదని సైకియా పేర్కొన్నారు. ఇది అంతర్జాతీయ క్రికెట్‌లో అప్పుడప్పుడు ఎదురయ్యే చెడు దశ మాత్రమేనని, సమీక్షలో జట్టు ప్రదర్శన, లోపాలు, వాటి సవరణ చర్యలపైనే చర్చ జరుగుతుందని చెప్పారు. ఇతర అంశాలు సమావేశంలో ఉండవని స్పష్టం చేశారు.

ఈ సమీక్షలో ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పాల్గొనే అవకాశం ఉంది. టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ జింబాబ్వే పర్యటనకు వెళ్లే అవకాశం ఉండడంతో ఆయన హాజరుపై స్పష్టత లేదు. గంభీర్‌కు 2027 వన్డే ప్రపంచకప్ వరకు ఒప్పందం ఉండటంతో ఆయన పదవికి తక్షణ ముప్పు లేదని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి.

ఎంపికలు, వ్యూహాలపై ప్రశ్నలు..

గంభీర్ హయాంలో భారత్ ఇప్పటికే న్యూజిలాండ్‌తో స్వదేశంలో టెస్టు, వన్డే సిరీస్‌ల పరాజయాలు, ఐర్లాండ్‌తో తొలి టీ20 సిరీస్ ఓటమి వంటి చేదు ఫలితాలు చవిచూసింది. ఇంగ్లండ్‌తో 0–4 వైట్‌వాష్ ప్రమాదం కూడా నెలకొంది. సంజూ శాంసన్‌ను తప్పించడం, ప్రతి మ్యాచ్‌కు జట్టులో మార్పులు చేయడం, బ్యాటింగ్ కూర్పుపై ప్రయోగాలు వంటి అంశాలపై కూడా సమీక్షలో చర్చ జరిగే అవకాశముంది. మాజీ వికెట్‌కీపర్ దీప్ దాస్‌గుప్తా మాత్రం గంభీర్, జట్టు యాజమాన్యానికి ఇంకా సమయం ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. మరో రెండేళ్లు సమయం ఉన్న నేపథ్యంలో యువ ఆటగాళ్లను పరీక్షించడం తప్పుకాదని, ఇంగ్లండ్ పరిస్థితులకు అలవాటు పడేందుకు వారికి సమయం అవసరమని ఆయన వ్యాఖ్యానించారు.

మెరిసిన బ్యాటర్లు

- అర్ధసెంచరీలతో ఆకట్టుకున్న స్మృతి, హర్మన్, దీప్తి

లండన్: మహిళల ఏకైక టెస్టు తొలి రోజు భారత బ్యాటర్లు ఆకట్టుకున్నప్పటికీ, చివర్లో ఇంగ్లండ్ బౌలర్లు పుంజుకోవడంతో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 285 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (58), స్మృతి మంధన (83), దీప్తి శర్మ (57) అర్ధశతకాలతో జట్టుకు బలమైన స్కోరు అందించారు. అయితే 190/3తో పటిష్ట స్థితిలో ఉన్న భారత్ మిగిలిన ఏడు వికెట్లను కేవలం 95 పరుగుల వ్యవధిలో కోల్పోవడం నిరాశ కలిగించింది. ఆరంభంలోనే షెఫాలీ వర్మ, యస్తికా భాటియా వికెట్లు కోల్పోయిన భారత్‌ను మంధన ఆదుకుంది. జెమీమా రోడ్రిగ్స్ (35)తో కలిసి మూడో వికెట్‌కు 64 పరుగులు, అనంతరం హర్మన్‌ప్రీత్‌తో నాలుగో వికెట్‌కు 89 పరుగులు జోడించి ఇన్నింగ్స్‌కు పునాది వేసింది. సెంచరీ దిశగా సాగుతున్న మంధన 83 పరుగుల వద్ద ఔటవగా, హర్మన్‌ప్రీత్ కూడా 58 పరుగుల వద్ద వెనుదిరిగింది. మధ్యలో దీప్తి శర్మ బాధ్యతాయుతంగా ఆడి 57 పరుగులు సాధించగా, స్నేహ్ రాణాతో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పి జట్టును 250 పరుగుల మార్క్ దాటించింది. చివర్లో ఇంగ్లండ్ బౌలర్లు వరుస విరామాల్లో వికెట్లు తీయడంతో భారత్ 285 పరుగులకే పరిమితమైంది. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ ఆట ముగిసే సమయానికి ఒక వికెట్ నష్టానికి 21 పరుగులు చేసింది. భారత పేసర్ క్రాంతి గౌడ్ తొలి వికెట్‌ను సాధించింది.

వరల్డ్‌కప్ ఫైనల్ టికెట్లకు భారీగా ధరలు

- మరోసారి టికెట్ల విక్రయం ప్రారంభించిన ఫిఫా

న్యూయార్క్: ఫిఫా వరల్డ్‌కప్ ఫైనల్‌కు సంబంధించి మరోసారి టికెట్ల విక్రయాన్ని ప్రారంభించింది. జూలై 19న అమెరికాలోని న్యూజెర్సీ రాష్ట్రం ఈస్ట్ రదర్‌ఫోర్డ్‌లోని మెట్‌లైఫ్ స్టేడియంలో జరిగే ఫైనల్ మ్యాచ్‌కు కేటగిరీ–2లో 1,178 టికెట్లను ఒక్కోటి 7,380 డాలర్ల ధరకు విక్రయానికి ఉంచింది. లోయర్ డెక్‌లోని కేటగిరీ–1కు చెందిన 68 టికెట్లను 19,995 నుంచి 32,970 డాలర్ల మధ్య ధరలకు విక్రయిస్తోంది. ట్రోఫీ లాంజ్, ట్రోఫీ లాంజ్ ప్లస్ హాస్పిటాలిటీ ప్యాకేజీల టికెట్ల ధర 32,500 నుంచి 34,500 డాలర్ల వరకు ఉంది. వీటిలో ఆహారం, పానీయాల సదుపాయాలు కూడా కల్పిస్తున్నారు. ఫైనల్‌కు అదనపు టికెట్లు ఎందుకు విడుదల చేశారనే అంశంపై ఫిఫా స్పందించలేదు. మరోవైపు అధికారిక రీసేల్ మార్కెట్‌లో ఫైనల్ టికెట్లు 7,440.50 డాలర్ల నుంచి 1.15 కోట్ల డాలర్లకు పైగా ధరలకు అందుబాటులో ఉన్నాయి. అలాగే శనివారం కాన్సాస్ సిటీలో జరగనున్న అర్జెంటీనా–స్విట్జర్లాండ్ క్వార్టర్‌ఫైనల్‌కు 1,600 నుంచి 3,995 డాలర్ల ధరల్లో టికెట్లు విక్రయిస్తోంది.

ఇండియన్ బ్యాంక్‌కు 10% లాభాల వృద్ధి

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ ఇండియన్ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో (ఏప్రిల్–జూన్) 10 శాతం లాభాల వృద్ధిని నమోదు చేసింది. గత ఏడాది ఇదే కాలంలో రూ.2,973 కోట్లుగా ఉన్న నికర లాభం ఈసారి రూ.3,273 కోట్లకు పెరిగింది. బ్యాంక్ మొత్తం ఆదాయం రూ.18,721 కోట్ల నుంచి రూ.20,724 కోట్లకు, నెట్ ఇంటరెస్ట్ ఇన్‌కమ్ (ఎన్ఐఐ) 17 శాతం పెరిగి రూ.7,435 కోట్లకు చేరింది. దేశీయ నెట్ ఇంటరెస్ట్ మార్జిన్ (ఎన్ఐఎం) 3.41 శాతానికి మెరుగుపడింది.ఆస్తుల నాణ్యత కూడా మెరుగైంది. స్థూల ఎన్‌పీఏలు 3.01 శాతం నుంచి 1.86 శాతానికి, నికర ఎన్‌పీఏలు 0.18 శాతం నుంచి 0.15 శాతానికి తగ్గాయి. మొత్తం రుణాలు 14 శాతం పెరిగి రూ.6.84 లక్షల కోట్లకు చేరగా, రిటైల్, వ్యవసాయం, ఎంఎస్‌ఎంఈ (ర్యామ్) రుణాలు 15 శాతం వృద్ధి చెందాయి. కాసా డిపాజిట్ల వాటా 39.73 శాతానికి పెరిగిందని, ఇదే వృద్ధిని కొనసాగించేందుకు నాణ్యమైన రుణాలపై దృష్టి సారిస్తున్నామని బ్యాంక్ ఎండీ, సీఈఓ బినోద్ కుమార్ తెలిపారు.

టాటా అసెట్ మేనేజ్‌మెంట్‌లో కీలక మార్పులు

టాటా అసెట్ మేనేజ్‌మెంట్‌లో కీలక యాజమాన్య మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రథిత్ భోబే రాజీనామా చేయడంతో కొత్త సీఈఓ, ఎండీగా ఆనంద్ వర్దరాజన్‌ను తక్షణమే అమల్లోకి వచ్చేలా సంస్థ నియమించింది. 2018 నుంచి టాటా అసెట్ మేనేజ్‌మెంట్‌లో పనిచేస్తున్న ఆయన ఇప్పటి వరకు చీఫ్ బిజినెస్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహించారు. బ్యాంకింగ్, వెల్త్ మేనేజ్‌మెంట్, ఆర్థిక సేవల రంగంలో ఆయనకు 24ఏళ్లకు పైగా అనుభవం ఉంది. అదేవిధంగా హేమంత్ కుమార్‌ను కొత్త చీఫ్ బిజినెస్ ఆఫీసర్‌గా నియమించారు. రిటైల్, ఇన్‌స్టిట్యూషనల్ వ్యాపారం, డిజిటల్, ఉత్పత్తులు, భాగస్వామ్యాల విభాగాలను ఆయన పర్యవేక్షించనున్నారు.

ఐటీ జోష్‌తో స్టాక్ మార్కెట్ల దూకుడు

- రెండో రోజు వరుసగా భారీ లాభాల్లో సెన్సెక్స్, నిఫ్టీ
- టీసీఎస్ ఫలితాలు, రిలయన్స్, బ్యాంకింగ్ షేర్ల ర్యాలీతో మార్కెట్‌కు బలమైన ఊతం

ముంబై: ఐటీ షేర్లలో జోరుగా కొనుగోళ్లు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వంటి దిగ్గజ షేర్లలో లాభాల జోరుతో దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం వరుసగా రెండో రోజు ర్యాలీ కొనసాగించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల సంకేతాలు, ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టడం కూడా మార్కెట్‌కు మద్దతుగా నిలిచాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 827.57 పాయింట్లు (1.08 శాతం) లాభపడి 77,569.39 వద్ద ముగియగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 244.10 పాయింట్లు (1.02 శాతం) పెరిగి 24,206.90 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ 900 పాయింట్లకు పైగా లాభపడింది. టీ సీఎస్ జూన్ త్రైమాసిక లాభాలు అంచనాలకు అనుగుణంగా రావడంతో ఐటీ రంగంలో కొనుగోళ్లు ఊపందుకున్నాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, టెక్ మహీంద్రా, భారత్ ఎలక్ట్రానిక్స్, యాక్సిస్ బ్యాంక్, టాటా స్టీల్, ఇన్ఫోసిస్ షేర్లు ప్రధానంగా లాభపడగా.. రియాల్టీ, ప్రభుత్వ రంగ బ్యాంకులు, మెటల్, డిఫెన్స్ రంగ షేర్లలోనూ బలమైన ర్యాలీ కనిపించింది.

సానుకూల సంకేతాలు..

బ్రెంట్ ముడిచమురు ధర బ్యారెల్‌కు 76.07 డాలర్లకు తగ్గడం, రూపాయి స్థిరంగా ఉండటం పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచాయి. అయితే పశ్చిమాసియా భౌగోళిక ఉద్రిక్తతలు, అంతర్జాతీయ మార్కెట్ల పరిణామాలపై మార్కెట్ వర్గాలు అప్రమత్తంగా ఉన్నాయని విశ్లేషకులు పేర్కొన్నారు. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు రూ. 532.86 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు.

1600 సిరీస్ కాల్స్‌ను బ్లాక్ చేయొద్దు: ట్రాయ్

న్యూఢిల్లీ: ప్రభుత్వం, బ్యాంకులు, బీమా సంస్థలు, ఇతర నియంత్రిత సంస్థల నుంచి వచ్చే 1600 సిరీస్ ఫోన్ కాల్స్‌ను ఏ యాప్ కూడా స్పామ్‌గా గుర్తించడం, బ్లాక్ చేయడం లేదా ఫిల్టర్ చేయడం నిబంధనలకు విరుద్ధమని భారత టెలికాం నియంత్రణ సంస్థ (ట్రాయ్) స్పష్టం చేసింది. అలాగే 140 సిరీస్ ప్రచార కాల్స్‌ను కూడా యాప్‌ల ద్వారా ఫిల్టర్ చేయడం అనుమతించబడదని, వాటిని కేవలం డూ నాట్ డిస్టర్బ్ (డీఎన్‌డీ) రిజిస్ట్రీ ద్వారా మాత్రమే నిలిపివేయవచ్చని తెలిపింది.

టెలికాం కమర్షియల్ కమ్యూనికేషన్స్ నిబంధనల ప్రకారం 1600 సిరీస్‌ను బ్యాంకులు, ఆర్థిక, బీమా సంస్థలు, ప్రభుత్వ శాఖలు తమ ఖాతాదారులు, పౌరులకు సేవలు, లావాదేవీలకు సంబంధించిన అధికారిక సమాచారాన్ని అందించేందుకు కేటాయించినట్లు ట్రాయ్ వెల్లడించింది. 140 సిరీస్ నంబర్లు నమోదిత టెలిమార్కెటర్ల ప్రచార కాల్స్ కోసం ఉద్దేశించినవని పేర్కొంది. అయితే ట్రాయ్ నిర్ణయాన్ని ట్రూకాలర్ సీఈఓ రిషిత్ ఝున్‌ఝున్‌వాలా వ్యతిరేకించారు. 140, 1600 సిరీస్‌లను స్పామర్లు దుర్వినియోగం చేస్తున్నారని, ప్రతిరోజూ లక్షలాది వినియోగదారులు ఈ కాల్స్‌ను స్పామ్‌గా గుర్తిస్తున్నారని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే యాప్‌లపై చర్యలు తీసుకునేందుకు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ అనుమతి కోరినట్లు ట్రాయ్ వెల్లడించింది.

L&T Finance

లాభాల్లో ఎల్అండ్‌టీ ఫైనాన్స్

- తొలి త్రైమాసికంలో 29 శాతం వృద్ధి

ముంబై: ఎల్అండ్‌టీ గ్రూప్‌కు చెందిన నాన్–బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ) ఎల్అండ్‌టీ ఫైనాన్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం (ఏప్రిల్–జూన్)లో కన్సాలిడేటెడ్ నికర లాభంలో 29 శాతం వృద్ధిని నమోదు చేసింది. గత ఏడాది ఇదే కాలంలో నమోదైన రూ.701 కోట్లతో పోలిస్తే ఈసారి రూ.902 కోట్ల నికర లాభాన్ని ఆర్జించినట్లు సంస్థ శుక్రవారం వెల్లడించింది. త్రైమాసికంలో సంస్థ నెట్ ఇంటరెస్ట్ మార్జిన్ (ఎన్ఐఎం), ఫీజుల ఆదాయం 10.22 శాతం నుంచి 10.47 శాతానికి పెరిగింది. అదే సమయంలో ఆస్తుల నాణ్యత కూడా మెరుగుపడింది. స్థూల స్టేజ్–3 (గ్రాస్ స్టేజ్–3) ఆస్తులు గత ఏడాది 3.31 శాతం ఉండగా, ఈసారి 2.86 శాతానికి తగ్గాయి. వసూళ్ల వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత సాంకేతికతను వినియోగించడం వల్ల క్రెడిట్ ఖర్చులు గణనీయంగా తగ్గినట్లు సంస్థ తెలిపింది. గత ఏడాది 2.54 శాతంగా ఉన్న క్రెడిట్ ఖర్చులు ఈసారి 0.89 శాతానికి తగ్గుముఖం పట్టాయి. సంస్థ మొత్తం రుణ పుస్తకం (లోన్ బుక్) ఏడాది ప్రాతిపదికన 27 శాతం పెరిగి రూ.1.29 లక్షల కోట్లకు చేరింది. రిటైల్ రుణాల పంపిణీ 36 శాతం పెరగగా, అసురక్షిత వ్యక్తిగత రుణాల పంపిణీ రెండింతలకు పెరిగి రూ.4,380 కోట్లకు చేరింది. షేర్ మార్కెట్‌లో శుక్రవారం ఎల్అండ్‌టీ ఫైనాన్స్ షేరు బీఎస్ఈలో 0.06 శాతం స్వల్ప లాభంతో రూ.321.05 వద్ద ముగిసింది.

Business బిజినెస్

ఇండిగోకు డీజీసీఏ హెచ్చరిక

- డేంజరస్ గూడ్స్ నిబంధనల ఉల్లంఘనపై వార్నింగ్ లెటర్ జారీ

న్యూఢిల్లీ: ప్రమాదకర సరుకుల (డేంజరస్ గూడ్స్) నిర్వహణలో నిబంధనలను ఉల్లంఘించిన నేపథ్యంలో దేశీయ విమానయాన సంస్థ ఇండిగోకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) హెచ్చరిక లేఖ జారీ చేసింది. ఈ విషయాన్ని ఇండిగో మాతృసంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ నియంత్రణ సంస్థలకు సమర్పించిన నివేదికలో వెల్లడించింది. డీజీసీఏ తెలిపిన వివరాల ప్రకారం, 2026 జనవరిలో ఒక విమానం గమ్యస్థానానికి చేరుకున్న తర్వాత కార్గోలో సరుకు లీకైన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై విచారణ చేపట్టిన అధికారులు అనంతరం నిర్వహించిన ఆడిట్‌లో ప్రమాదకర సరుకుల రవాణాకు సంబంధించిన ప్రామాణిక కార్యాచరణ విధానాలు (ఎస్ఓపీ)తో పాటు ఎయిర్‌క్రాఫ్ట్ (క్యారేజ్ ఆఫ్ డేంజరస్ గూడ్స్) రూల్స్–2026లోని కొన్ని నిబంధనల అమలులో లోపాలు ఉన్నట్లు గుర్తించారు. అయితే ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించలేదు. డీజీసీఏ ఆదేశాల మేరకు లోపాల నివారణ కోసం చేపట్టిన సరిదిద్దే చర్యలపై (యాక్షన్ టేకెన్ రిపోర్ట్) నివేదిక సమర్పించాలని ఇండిగోను ఆదేశించారు. ఈ ఘటన వల్ల సంస్థ ఆర్థిక పరిస్థితి, కార్యకలాపాలు లేదా ఇతర వ్యాపార అంశాలపై ఎలాంటి గణనీయమైన ప్రభావం లేదని ఇండిగో స్పష్టం చేసింది. హెచ్చరిక లేఖకు సంబంధించిన సమాచారాన్ని బహిర్గతం చేయడంలో జరిగిన ఆలస్యం అంతర్గత సమాచార మార్పిడిలో జాప్యం కారణంగానే జరిగిందని సంస్థ తన వివరణలో పేర్కొంది.

ఓపెన్ ఏఐపై యాపిల్ దావా

- వ్యాపార రహస్యాల చోరీ ఆరోపణలతో అమెరికా కోర్టులో కేసు
- మాజీ ఉద్యోగుల ద్వారా గోప్య సమాచారం బదిలీ చేశారన్న సంస్థ
- ఆరోపణలపై స్పందించని ఓపెన్ ఏఐ

శాక్రమెంటో: చాట్‌జీపీటీ రూపకర్త ఓపెన్ ఏఐపై యాపిల్ సంచలన ఆరోపణలు చేస్తూ అమెరికాలోని కాలిఫోర్నియా ఫెడరల్ కోర్టులో దావా వేసింది. తమ వ్యాపార రహస్యాలను మాజీ ఉద్యోగుల ద్వారా అక్రమంగా సేకరించి, కొత్త ఏఐ హార్డ్‌వేర్ అభివృద్ధికి వినియోగించిందని ఆరోపించింది. ఈ వ్యవహారం యాపిల్, ఓపెన్‌ఏఐ మధ్య కొనసాగుతున్న భాగస్వామ్యానికి పెద్ద ఎదురుదెబ్బగా భావిస్తున్నారు. యాపిల్‌లో ఐఫోన్, యాపిల్ వాచ్, ఐపాడ్ రూపకల్పనలో కీలకపాత్ర పోషించిన టాంగ్ టాన్, మాజీ ఎలక్ట్రికల్ ఇంజినీర్ చాంగ్ లియూలను కూడా ప్రతివాదులుగా చేర్చింది. ఉద్యోగంలో ఉన్న సమయంలోనే గోప్య హార్డ్‌వేర్ సమాచారాన్ని సేకరించి ఓపెన్ ఏఐ ప్రయోజనాల కోసం వినియోగించినట్లు యాపిల్ ఆరోపించింది. లియూ సంస్థకు

చెందిన గోప్య ఫైళ్లను డౌన్‌లోడ్ చేశారని, టాన్ యాపిల్‌లో పనిచేస్తున్న అభ్యర్థులను ఇంటర్వ్యూకు వస్తూ అసలు విడిభాగాలు తీసుకురావాలని సూచించారని దావాలో పేర్కొంది. ఈ అంశంపై ఫిబ్రవరిలోనే ఓపెన్‌ఏఐ దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి స్పందన రాలేదని యాపిల్ తెలిపింది. తమ ఉద్యోగుల కృషి, ఆవిష్కరణలను రక్షించేందుకు అవసరమైన అన్ని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని యాపిల్ ప్రతినిధి స్పష్టం చేశారు. కాగా, ఈ ఆరోపణలపై ఓపెన్‌ఏఐ ఇప్పటివరకు స్పందించలేదు.

నవ్వులు పంచిన 'ధమాల్ 4'

బాలీవుడ్‌లో సూపర్‌హిట్ కామెడీ ఫ్రాంచైజీ 'ధమాల్' నుంచి వచ్చిన నాలుగో భాగం 'ధమాల్ 4' ప్రేక్షకులకు వినోదాన్ని అందించే ప్రయత్నం చేసింది. లాజిక్‌లను పక్కనపెట్టి పూర్తిగా కామెడీ, అడ్వెంచర్‌పై దృష్టి పెట్టిన ఈ చిత్రం మొదటి భాగంలో బాగా నవ్విస్తే.. రెండో భాగంలో అదే స్థాయిని కొనసాగించలేకపోయింది. వందేళ్ల క్రితం దాచిన గుప్తనిధి కోసం పలు గ్యాంగ్‌లు చేసే గందరగోళమే కథ. ఈ ప్రయాణంలో వచ్చే హాస్య సన్నివేశాలు, ముఖ్యంగా ఇంటర్వెల్‌కు ముందు క్లిఫ్ ఎపిసోడ్, జావేద్ జాఫేరి కామెడీ, అజయ్ దేవగన్–సంజయ్ మిశ్రా దెయ్యం ట్రాక్ థియేటర్లలో మంచి నవ్వులు పంచుతాయి. అజయ్ దేవగన్, రితేష్ దేశ్‌ముఖ్, అంజలి ఆనంద్ తమ కామెడీ టైమింగ్‌తో ఆకట్టుకున్నారు. అయితే సెకండాఫ్‌లో కథ పూర్తిగా నిధి వేట చుట్టూ తిరగడంతో కామెడీ తగ్గిపోవడం సినిమాకు పెద్ద మైనస్‌గా మారింది. అడ్వెంచర్ ఎపిసోడ్స్ అంతగా ఉత్కంఠ రేకెత్తించకపోవడంతో కథనం నెమ్మదిస్తుంది. కొన్ని సన్నివేశాలు రొటీన్‌గా అనిపించడంతో పాటు స్క్రిప్ట్‌లో బలం తగ్గిన భావన కలుగుతుంది. సాంకేతికంగా సినిమా బాగుంది. సినిమాటోగ్రఫీ ఆకట్టుకోగా, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కథకు తగ్గట్టు ఉంది. అయితే కొన్ని చోట్ల విజువల్ ఎఫెక్ట్స్ కృత్రిమంగా కనిపిస్తాయి. దర్శకుడు ఇంద్ర కుమార్ ఫస్ట్ హాఫ్‌ను ఎంటర్‌టైనింగ్‌గా మలిచినా, సెకండాఫ్‌పై మరింత దృష్టి పెట్టి ఉంటే ఫలితం ఇంకా మెరుగ్గా ఉండేది. 'ధమాల్ 4' పూర్తిగా నవ్వుల కోసం వెళ్లే ప్రేక్షకులకు చూడదగ్గ కామెడీ ఎంటర్‌టైనర్. అయితే ఫస్ట్ హాఫ్‌తో పోలిస్తే సెకండాఫ్ కొంత నిరాశపరుస్తుంది.

హీరోయిన్లను గ్లామర్‌కే పరిమితం చేయొద్దు

భారతీయ సినీ పరిశ్రమలో మహిళా పాత్రలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని బాలీవుడ్ నటి హుమా ఖురేషి పేర్కొన్నారు. మహిళలను కేవలం అందాల ప్రదర్శనకే పరిమితం చేసే కథలు కాకుండా, బలమైన, లోతైన, వైవిధ్యమైన పాత్రలను సృష్టించాలని దర్శకులు, రచయితలకు సూచించారు. ఇటీవల విడుదలైన బేబీ డూ డై డూ సినిమా సందర్భంగా మాట్లాడిన హుమా.. ఇందులో తాను పోషించిన బేబీ కర్మార్కర్ పాత్ర సాధారణ మహిళలా కనిపించినప్పటికీ, అవసరమైన సమయంలో ప్రమాదకరమైన ప్రొఫెషనల్ కిల్లర్‌గా మారుతుందని తెలిపారు. ఒక పాత్ర బలం గ్లామర్‌లో కాకుండా, నటనలోనూ పాత్ర లోతులోనూ ఉంటుందని ఈ చిత్రం ద్వారా చూపించాలని ప్రయత్నించామని చెప్పారు. దర్శకుడు నాచికేత్ సామంత్ తెరకెక్కించిన ఈ చిత్రాన్ని హుమా ఖురేషి తన సోదరుడు 'సాఖిబ్ సలీమ్'తో కలిసి నిర్మించారు. కేవలం కమర్షియల్ చిత్రాలకే పరిమితం కాకుండా, కొత్త తరహా కథలను ప్రోత్సహించడమే తమ నిర్మాణ సంస్థ లక్ష్యమని వెల్లడించారు. అలాగే ఆగస్టు 26న విడుదల కానున్న పాన్–ఇండియా చిత్రం 'టాక్సిక్'లో కన్నడ స్టార్ 'యష్', దర్శకురాలు 'గీతూ మోహన్ దాస్'తో కలిసి పనిచేయడం మంచి అనుభవంగా నిలిచిందని హుమా తెలిపారు. హీరోయిన్ల పాత్రల రూపకల్పనలో మార్పు రావాలన్న ఆమె వ్యాఖ్యలు ప్రస్తుతం బాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారాయి.

నెట్‌ఫ్లిక్స్‌లోకి వచ్చేసిన పెద్ది

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'పెద్ది' నెట్‌ఫ్లిక్స్ వేదికగా ఓటీటీ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే, థియేటర్ వెర్షన్ కంటే ఓటీటీలో కొన్ని సీన్స్ యాడ్ చేశారు. రన్‌టైం కారణంగా కట్ చేసిన సన్నివేశాలను, థియేటర్‌లో విడుదలైయ్యాక తొలగించిన సీన్స్‌ను డా ఇందులో యాడ్ చేసినట్లు తెలుస్తోంది. దీంతో అభిమానులు ఖుషీ అవుతున్నారు. కథేంటంటే.. విజయనగరం జిల్లాలోని కొండ కింద ఊరు అది. వందల మంది జీవనం సాగిస్తున్నా.. ప్రభుత్వ రికార్డుల్లో ఆ ఊరికి గుర్తింపు లేదు. అందు ఆ ఊరు అన్నా, అక్కడి నుంచి వచ్చిన మనుషులన్నా అందరికీ చిన్న చూపు. ఆ ఊళ్లో పుట్టి పెరిగిన వాడే పెద్ది (రామ్‌చరణ్). రోజూ విజయనగరం వెళ్లి కూలీ పనులు చేస్తాడు. పేరుకి కూలీ అయినా క్రికెట్‌లో మాత్రం రాటుదేలిన ఆటగాడు. అలాంటి పెద్ది క్రికెట్‌ని వదిలి కుస్తీ క్రీడాకారుడిగా ఎందుకు మారాల్సి వచ్చింది? ఈ కథలో అచ్చియమ్మ (జాన్వీ కపూర్) ఎవరు?తన గ్రామం కోసం పెద్ది ఏం చేశాడు? అన్నదే సినిమా కథ.

'మైసా' కోసం 'రష్మిక' సాహసం

ప్రేక్షకులను అలరించడం కోసం నటీనటులు ఎంత కష్టాన్నైనా భరిస్తారు. పాత్ర కోసం ఎంత రిస్క్ అయినా తీసుకుంటారు. ప్రస్తుతం సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో చిరంజీవి హీరోగా రానున్న మెగా 158 ఒకటైతే.. రష్మిక ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న 'మైసా' మరొకటి. ఈ చిత్రాల కోసం అటు చిరు.. ఇటు రష్మిక ఎంతో కష్టపడుతున్నారు. తాజాగా ఈ రెండు సినిమాల అప్‌డేట్స్‌ను ఆయా చిత్రబృందాలు పంచుకున్నాయి. మెగా 158లో వర్షంలో సీక్వెన్స్ కోసం చిరంజీవి 12 గంటలు ఏకధాటిగా షూటింగ్ చేయగా.. 'మైసా' కోసం రష్మిక అండర్ వాటర్ సీక్వెన్స్‌ను పూర్తి చేశారు. చిరంజీవి హీరోగా బాబీ దర్శకత్వంలో మెగా158 (వర్కింగ్ టైటిల్) తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన ఓ భారీ సెట్‌లో యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. ఉదయం 4 గంటలకు వ్యాయామంతో తన రోజును ప్రారంభించే చిరంజీవి నిబద్ధత చూసి మా చిత్రబృందం ఆశ్చర్యపోయింది. అత్యంత కఠినమైన యాక్షన్ సన్నివేశాలను షూట్ చేయడం కోసం 12 గంటలు పట్టింది. వర్షంలో ఉండే ఈ సన్నివేశాన్ని చిరు ఎంతో కష్టపడి పూర్తి చేశారు. అందు ఆయన మెగాస్టార్ అయ్యారు అని టీవ్ పోస్ట్ చేసింది.'మైసా' కోసం మునుపెన్నడూ లేనివిధంగా రష్మిక శ్రమిస్తున్నారని దర్శకుడు రవీంద్ర పుల్లె తెలిపిన విషయం తెలిసిందే. యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందుతోన్న ఈ చిత్రంలో ఆమె.. గోండు తెగకు చెందిన మహిళగా కనిపించనున్నారు. ఈ సినిమా కోసం సవాలుతో డిన స్టంట్స్ చేసిన నటి.. తాజాగా అండర్ వాటర్ సీక్వెన్స్‌ను పూర్తి చేశారు. సినిమాలో ఈ సన్నివేశం చాలా ఆసక్తిగా ఉంటుందని టీవ్ వెల్లడించింది. ఈ చిత్రం కోసం అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్ కెచా ఖంపక్డీ ఆధ్వర్యంలో రష్మిక శిక్షణ పొందారు.

మరో సస్పెన్స్ థ్రిల్లర్ 'వదల'

సీనియర్ నటుడు జగపతిబాబు ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న సైకలాజికల్ థ్రిల్లర్ 'వదల' విడుదలకు సిద్ధమవుతోంది. దర్శకుడు అకెళ్ల వి. కృష్ణ తెరకెక్కించిన ఈ చిత్రం ఈ నెల 17వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుండగా, ప్రస్తుతం చిత్ర బృందం ప్రమోషన్లను వేగవంతం చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై ఒక్కసారిగా అంచనాలను పెంచేసింది. ఈ చిత్రంలో లయ కథానాయికగా నటించగా, హృతిక శ్రీనివాస్ అత్యంత కీలక పాత్రలో కనిపించనున్నారు. కిషోర్ నాయుడు చిరుమామిళ్ల, తమ్మారెడ్డి భరద్వాజ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ట్రైలర్‌ను గమనిస్తే, మొదట ఒక సాధారణ కుటుంబ కథలా సినిమా ప్రారంభమవుతుంది. ఇరవై ఏళ్లుగా సంతోషకరమైన దాంపత్య జీవితాన్ని గడుపుతున్న దంపతులుగా జగపతిబాబు, లయ కనిపిస్తారు. ఒకరిపై ఒకరికి అపారమైన ప్రేమ, ఆప్యాయతతో జీవిస్తున్న వారి జీవితంలోకి అనూహ్యంగా ఓ యువతి ప్రవేశించడం కథను పూర్తిగా మలుపుతిప్పుతుంది. పక్కింటికి వచ్చిన ఆ యువతి జగపతిబాబు పాత్రపై ప్రమాదకరమైన స్థాయిలో మోజు పెంచుకోవడం, క్రమంగా అది వ్యామోహంగా మారడం ట్రైలర్‌లో ఆసక్తికరంగా చూపించారు. అదే సమయంలో లయ పాత్రకు గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపులు రావడం, కుటుంబంపై ముప్పు పెరగడం కథలోని సస్పెన్స్‌ను మరింత పెంచుతోంది. ఈ చిత్రంలో కుటుంబాన్ని కాపాడుకోవడానికి పోరాడే వ్యక్తిగా జగపతిబాబు కనిపిస్తున్నారు. కుటుంబ బాధ్యతలు, అనుకోని ప్రమాదం మధ్య చిక్కుకున్న వ్యక్తి పాత్రలో ఆయన నటన ట్రైలర్‌లోనే ఆకట్టుకుంటోంది. లయ డా సహజమైన నటనతో కుటుంబ భావోద్వేగాలను బలంగా ఆవిష్కరించినట్లు కనిపిస్తోంది. మరోవైపు హృతిక శ్రీనివాస్ పోషించిన పాత్ర ట్రైలర్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఆమె హావభావాలు, డైలాగ్ డెలివరీ, బాడీ లాంగ్వేజ్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. దర్శకుడు అకెళ్ల వి. కృష్ణ మరోసారి థ్రిల్లర్ జానర్‌పై తన పట్టు చూపించినట్లు ట్రైలర్ స్పష్టం చేస్తోంది. కథలో ఎక్కడా సస్పెన్స్ తగ్గకుండా, అదే సమయంలో కుటుంబ భావోద్వేగాలను డా సమతుల్యంగా చూపించే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఆ యువతి అసలు ఉద్దేశం ఏమిటి? ఆమె జగపతిబాబు జీవితంలోకి ఎందుకు వచ్చింది? ఈ సంఘటనల వెనుక అసలు నిజం ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానం తెలుసుకోవాలనే ఆసక్తిని ట్రైలర్ చివరి వరకు కొనసాగిస్తుంది. ఈ చిత్రానికి ప్రముఖ సినిమాటోగ్రాఫర్ చోటా కె. నాయుడు అందించిన విజువల్స్ థ్రిల్లర్ మూడ్‌ను మరింత బలపరిచాయి. డార్క్ టోన్స్, విజువల్ ఫ్రేమింగ్ కథలోని ఉత్కంఠను పెంచేలా ఉన్నాయి. సంగీత దర్శకుడు కార్తీక్ కోడకండ్ల అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రతి సన్నివేశానికి అదనపు థ్రిల్‌ను జోడించింది.

శింబుకు తల్లిగా ఆండ్రియా!

దర్శకుడు వెట్రిమారన్ తెరకెక్కిస్తున్న క్రైమ్ డ్రామా 'అరాసన్'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. శింబు హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ఓ ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమాలో స్టార్ హీరోయిన్, సింగర్ ఆండ్రియా జెర్మియా శింబుకు తల్లి పాత్రలో కనిపించనున్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. గతంలో 'ఇదు నమ్మ ఆళు' సినిమాలో రొమాంటిక్ జంటగా నటించిన శింబు–ఆండ్రియా, ఇప్పుడు తల్లి–కొడుకుల పాత్రల్లో కనిపించనున్నారనే వార్త అభిమానులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అయితే ఇది పూర్తిగా కథ అవసరాల మేరకే తీసుకున్న నిర్ణయమని సమాచారం. 'అరాసన్' కథ రెండు వేర్వేరు టైమ్‌లైన్స్‌లో సాగుతుందని, అలాగే వెట్రిమారన్ రూపొందించిన 'వడ చెన్నై' సినిమా విశ్వానికి అనుసంధానంగా ఉంటుందని టాక్ వినిపిస్తోంది. 'వడ చెన్నై'లో ఆండ్రియా పోషించిన 'చంద్ర' పాత్రనే ఈ చిత్రంలోనూ కొనసాగిస్తారని, కథా ప్రయాణంలో భాగంగా ఆమె తల్లి పాత్రలో కనిపించాల్సి ఉంటుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ ప్రచారంపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నప్పటికీ, ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారి సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది.

మెప్పించని 'ఐ, నోబడీ'

మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రలో నిజాం బషీర్ తెరకెక్కిం చిన క్రైమ్ థ్రిల్లర్ 'ఐ, నోబడీ' ఆసక్తికరమైన కథాంశంతో ప్రారంభమైనా, నెమ్మదైన స్క్రీన్‌ప్లే కారణంగా ఆశించిన స్థాయిలో మెప్పించ లేకపో యింది. 17 కోట్ల రూపాయల మిస్సింగ్ కేసు చుట్టూ తిరిగే కథలో సోషల్ మీడియా ప్రభావం, కుటుంబ భావోద్వేగాలను చక్కగా చూపించారు. పృథ్వీరాజ్ మరోసారి సహజమైన నటనతో ఆకట్టుకోగా, పార్వతి తిరువోతు కూడా తన పాత్రకు పూర్తి న్యాయం చేసింది. జేక్స్ బిజోయ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సినిమాటోగ్రఫీ సినిమాకు ప్రధాన బలాలు. అయితే ఫస్ట్ హాఫ్‌లో ల్యాగ్, సెకండ్ హాఫ్‌లో బలహీనమైన స్క్రీన్‌ప్లే, లాజిక్‌కు దూరమైన కొన్ని సన్నివేశాలు, ఓపెన్ ఎండింగ్ క్లైమాక్స్ సినిమాకు మైనస్‌గా నిలిచాయి. క్రైమ్ థ్రిల్లర్‌లను ఇష్టపడే ప్రేక్షకులు ఒకసారి చూడొచ్చు.

జన నాయగన్ విడుదలకు సిద్ధం

విజయ్ 'జన నాయగన్' కోసం అభిమానులు ఎన్నో నెలల నుంచి ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. సెన్సార్ సర్టిఫికెట్ ఆలస్యం కారణంగా నిలిచిపోయిన ఈ చిత్రం.. ఈ నెలలోనే విడుదల కావడం దాదాపు ఖాయంగానే కన్పిస్తోంది. దీనిపై కెనడా డిస్ట్రిబ్యూటర్ హింట్ ఇవ్వడంతో మరోసారి విడుదల తేదీపై చర్చ మొదలైంది. కెనడాకు చెందిన ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ యార్క్ సినిమాస్ సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ చేసింది. 'ఎట్టలకు మన దళపతి విజయ్ 'జన నాయగన్' సినిమాతో వెండితెరపై మెరిసేందుకు సిద్ధమయ్యారు. జులై 24 నుంచి కెనడాలో యార్క్ సినిమాస్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేస్తోంది' అంటూ ఓ పోస్టర్ పంచుకుంది. త్వరలోనే టికెట్ బుకింగ్స్ డా ఓపెన్ అవుతాయని తన పోస్ట్‌లో తెలి పింది. దీంతో ఈ తేదీకి రావడం దాదాపుగా ఖాయమైనట్లు తెలుస్తోంది. ఇక, దీనికి ఒక రోజు ముందుగానే భారత్‌లోనూ విడుదలయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. సెన్సార్ బోర్డు సూచించిన మార్పుల కు చిత్రబృందం అంగీకరించింది. రెండు రోజుల్లో సెన్సార్ సర్టిఫికెట్ వస్తుందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఈ పనులు పూర్తికాగానే చిత్ర నిర్మాణ సంస్థ వీఎన్ ప్రొడక్షన్స్ విడుదల తేదీని అధికారికంగా ప్రకటించనుంది. ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్లకు జులై 24 విడుదలకు సిద్ధంగా ఉండాలని ఇప్పటి సమాచారం అందినట్లు తెలుస్తోంది.

'లెనిన్'కి ఈసారైనా హిట్ పడుతుందా?

అఖిల్ అక్కినేని హీరోగా మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కిన 'లెనిన్' ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మహాభారతం రిఫరెన్స్‌తో రూపొందిన ఈ రూరల్ ఎమోషనల్ యాక్షన్ డ్రామాలో కథనం, పాత్రల రూపకల్పన ప్రధాన బలంగా నిలిచాయి. జైలు నుంచి విడుదలైన లెనిన్ తన గతాన్ని, తన జీవితాన్ని నాశనం చేసిన వారిపై ప్రతీకారం తీర్చుకునే ప్రయాణమే కథ. ఇందులో అఖిల్ తన కెరీర్‌లోనే అత్యుత్తమ నటన కనబరిచాడు. ముఖ్యంగా ప్రీ–క్లైమాక్స్‌లో అతని భావోద్వేగ నటన ఆకట్టుకుంటుంది. భాగ్యశ్రీ బోర్సే తన పాత్రకు న్యాయం చేయగా, ప్రమోద్ పంజు నెగెటివ్ పాత్రలో మెప్పించాడు. శివాజీ, ఈశ్వరి రావు, బ్రహ్మాజీ, శత్రు తదితరులు తమ పాత్రలకు పూర్తి న్యాయం చేశారు. సెకండాఫ్‌లో ట్విస్టులు, పాత్రల మధ్య సంఘర్షణలు సినిమాను ఆసక్తికరంగా ముందుకు నడిపిస్తాయి. అయితే మహాభారతం ఆధారిత కథనం, కొన్ని రొటీన్ సన్నివేశాలు కొత్తదనాన్ని కొంత తగ్గించాయి. క్లైమాక్స్‌లో వచ్చే కీలక ట్విస్ట్‌ను మరింత బలంగా చూపించి ఉంటే ప్రభావం ఇంకా పెరిగేది. కొన్ని పాటలు కూడా కథన వేగానికి బ్రేక్‌లా అనిపిస్తాయి. సాంకేతికంగా సినిమా మంచి స్థాయిలో నిలిచింది. లియోన్ బ్రిట్టో ఫొటోగ్రఫీ, థమన్ నేపథ్య పాటలు ఈ సినిమాకు మరింత బలాన్ని చేకూర్చాయని చెప్పవచ్చు. నవీన్ నూలి ఎడిటింగ్ చక్కగా ఉంది. దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరు తన విజన్‌ను ప్రభావవంతంగా తెరపై ఆవిష్కరించడంలో ఎక్కువగా సక్సెస్ అయ్యారు. బలమైన కథనం, అఖిల్ కెరీర్ బెస్ట్ పెర్ఫార్మెన్స్‌తో లెనిన్ ఒక మంచి ఎమోషనల్ యాక్షన్ మూవీగా నిలుస్తుంది. కొన్ని రొటీన్ అంశాలు ఉన్నప్పటికీ థియేటర్లలో ఒకసారి చూడదగ్గ చిత్రం.

Published and Editor Owned by Adula Thirupathi, and Printed by vattemula Rama krishna, RK Printers Mig 11, Block No 16, Ground Floor 4, Baghlingampally, Hyderabad 500044. Telangana State. and Published from 16-11-13/A, saleemnagar colony, Malakpet, Hyderabad, Telangana State. **Editor: Adula Thirupathi. RNI NO : TGTEL/25/A4244** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277